RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:163 TUESDAY, NOVEMBER 24, 2026 PAGES:12 COST: 2/-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :163 మంగళవారం, నవంబర్ 24, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



మామా అల్లుడు కలిసి రాష్ట్ర నీటి హక్కులపై మరణశాసనం రాశారు

పల్నాడు వాటర్ గ్రిడ్‌కు పునాది పడింది కేసీఆర్, జగన్ హయాంలోనే.. చట్టబద్ధంగా ఏపీ ప్రాజెక్టులను అడ్డుకుంటామని స్పష్టీకరణ.. ఆధారాలతో బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగడతామని వ్యాఖ్య..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:కృష్ణా నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రణాళికా బద్ధంగా అసత్యాలు, అర్ధసత్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం (నవంబర్ 23) హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ నీటి హక్కులకు సమాధి కట్టి, మిగతా2లో

80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026..



డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పో.. ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను దాదాపు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ సమ్మిట్ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్‌యూ) ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ సమ్మిట్ వేదిక, వివిధ హాళ్లు, అంతర్జాతీయ మిగతా2లో

కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ



దేశంలోనే ప్రత్యేకత

పేదలకు నాణ్యమైన ఆహార భద్రత కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం.. లబ్ధిదారులకు ఆరు కిలోల చొప్పున అందజేత

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:
రాష్ట్రంలోని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుండటం దేశ చరిత్రలో మరే రాష్ట్రంలో నూ జరగని ప్రత్యేక కార్యక్రమమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ. 50 నుంచి రూ. 55 వరకు ధర మిగతా2లో

కోటి ఓట్లు, 90 సీట్లు అన్నది పెద్ద జోక్

కరీంనగర్ మహా పాదయాత్రలో బీజేపీ అగ్రనేతల శంఖారావం..



కాంగ్రెస్ సర్కార్‌కు కౌంట్‌డౌన్ మొదలైందన్న నితిన్ నబీన్.. 90 సీట్ల రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ సెటైర్లు.. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికే ఈ యాత్ర అన్న రామచందర్ రావు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి కరీంనగర్:కరీంనగర్ వేదికగా నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర మరియు భారీ బహిరంగ సభలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా మిగతా2లో

కృష్ణా బోర్డు భేటీలో వాడీవేడి చర్చ



డెల్టాకు నీటి విడుదలపై తెలంగాణ ససేమిరా..!

సాగర్‌లో ఉన్నదే 45 టీఎంసీలు.. తాగునీటి అవసరాలకే ప్రాధాన్యతని తేల్చిచెప్పిన ఈఎన్సీ రమేశ్ బాబు

19 టీఎంసీల కోసం ఏపీ పట్టు..

ఏకాభిప్రాయం కుదరక నిర్ణయం లేకుండానే ముగిసిన త్రిసభ్య కమిటీ భేటీ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:
కృష్ణా డెల్టాకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి చుక్క నీటిని కూడా విడుదల చేసే అవకాశం లేదని కేఆర్ఎంబీ సమావేశంలో తెలంగాణ తేల్చి చెప్పింది. ఈ మేరకు హైదరాబాద్‌లో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించింది. నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం 45 టీఎంసీలే ఉండగా వచ్చే జులై వరకూ వాటినే జాగ్రత్తగా వాడుకోవాలని తెలంగాణ ఈఎన్సీ చెప్పారు. 45 టీఎంసీల్లో 5 టీఎంసీలు ఆవిరయ్యే మిగతా2లో

మెట్రో ఫేజ్-2 నిధులపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు

●ఆర్థిక సహకారం తన పరిధిలోకి రాదని స్పష్టీకరణ.. ●ఐఆర్ఎఫ్‌సీ రుణ వ్యవహారం తనకు తెలియదన్న రైల్వేశాఖ మంత్రి.. మే నెలలో బుల్లెట్ రైలు ట్రయల్ రన్ ఉంటుందని వెల్లడి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు సంబంధించిన ఆర్థిక సహకారం తన పరిధిలోకి రాదని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. మెట్రో రెండో దశకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) రుణం ఇస్తుందన్న విషయం తనకు తెలియదని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2లో

హెచ్ఎండీఏ, కోకాకోలా మధ్య కీలక ఒప్పందం

ఓఆర్ఆర్ వెంట మొక్కలకు రోజూ 6 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీరు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ఎల్ నినో కారణంగా ఏర్పడ్డ నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు హెచ్ఎండీఏ సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా కోకాకోలా సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్ వెంట ఉన్న మొక్కలకు నీరందించేందుకు ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు 2లో



పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సీపీ మహేష్ భగవత్ ఆకస్మిక తనిఖీలు

దేశంలోనే తొలి ఏఐ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధం.. ఏర్పాట్లపై సమీక్ష...

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:
పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ఆకస్మికంగా తని ఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, క్రైమ్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి స్థానిక పరిస్థి తులపై అధికారులను అడిగి తెలుసు కున్నారు. పోలీ స్ సిబ్బంది పనితీరును సమీక్షించి న సీపీ, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందిం చాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఇదే సందర్భంగా దేశంలోనే మొట్టమొదటి ఏఐ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యం లో, దాని మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

మామా అల్లుడు కలిసి రాష్ట్ర నీటి హక్కులపై మరణశాసనం రాశారు



మరణశాసనం రాసింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావేనని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ట్రాప్‌లో తాము పడలేదని, 20 ఏళ్ల వివాదానికి తెరదించేందుకు కృషి చేస్తూనే చట్టబద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులను అడ్డుకుంటామని సీఎం స్పష్టం చేశారు. పల్నాడు వాటర్ గ్రిడ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోలేదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాస్తవానికి పల్నాడు వాటర్ గ్రిడ్‌ను 2022లో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే అప్పటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. జల్ జీవన్ మిషన్ కింద పల్నాడు వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేస్తూ 2022 ఫిబ్రవరిలో జీవో ఇచ్చారని, 2024లోపు ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారని తెలిపారు. అప్పట్లో కేంద్రం సాయం చేస్తున్నా కేసీఆర్ ఒక్కసారి కూడా నోరెత్తలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ అంశం దృష్టికి రాగానే కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లామని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి కూడా ఫిర్యాదు చేశారని వెల్లడించారు. కృష్ణా జలాల వాటాల పంపిణీపై మాట్లాడుతూ 811 టీఎంసీలు ఉన్న కృష్ణా జలాల్లో పరివాహక ప్రాంతం ఆధారంగా తెలంగాణకు 575 టీఎంసీలు రావాలని సీఎం పేర్కొన్నారు. అయితే 2015 జూన్ 26న కేంద్ర జల్ శక్తి ఆధ్వర్యంలో జరిగిన కేఆర్ఎంబీ సమావేశంలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలు అని కేసీఆర్ సంతకాలు చేసి లొంగిపోయారని విమర్శించారు. తాత్కాలికంగానైనా 299 టీఎంసీలకు ఎందుకు ఒప్పుకున్నారని, అందుకు ఏం ఒత్తిడి వచ్చిందని నిలదీశారు. 2020 జనవరి 29న ఏపీకి శాశ్వతంగా 512 టీఎంసీలు వెళ్లేలా సంతకం చేయడం వల్లే ఆ రాష్ట్రం ప్రాజెక్టులు కడుతోందని, పల్నాడు వాటర్ గ్రిడ్‌తో పాటు ప్రకాశం జిల్లాకు నీటి కేటాయింపులు జరిగాయని చెప్పారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి నీటి తరలింపునకు అప్పట్లోనే మార్గం సుగమమైందని అన్నారు. 2023-24లో బీఆర్ఎస్ కేవలం 119 టీఎంసీల నీటినే వాడుకుంటే, 2024-25లో తమ ప్రజా ప్రభుత్వం 285 టీఎంసీల నీటిని వాడుకుందని వివరించారు. పోతిరెడ్డిపాడు అనుమతుల పై హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలను సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. 2005 సెప్టెంబర్‌లో జీవో 170 వచ్చేటప్పటికి తాను మంత్రిగా లేనని హరీశ్ రావు చెబుతున్నారని, కానీ 2005 మార్చిలో పెట్టిన బడ్జెట్‌లోనే పోతిరెడ్డిపాడుకు నిధులు కేటాయించారని గుర్తు చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాతే బడ్జెట్‌లో పెడతారని, అప్పుడు హరీశ్ రావుతో పాటు ఐదుగురు టీఆర్ఎస్ నేతలు మంత్రులుగా ఉండి ఆమోదం తెలిపారని అన్నారు. హరీశ్ రావుకు అనలైన గురువు కేసీఆర్ కాదని, వార్డు మెంబర్‌గా కూడా లేని ఆయనను మంత్రిని చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డేనని వ్యాఖ్యానించారు. మంత్రిని చేసినందుకు పోతిరెడ్డిపాడుకు అనుమతులిచ్చి హరీశ్ రావు గురుదక్షిణ చెల్లించుకున్నారని ఆరోపించారు. 2005లో కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా నాయిని నర్సింహారెడ్డి ఉన్నారని, హరీశ్ మంత్రి కాగానే హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీల నీటి తరలింపునకు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కేసీఆర్ హయాంలోనే వచ్చిందని, ఒక్క పూట రొయ్యల పులుసు తిన్నందుకే రాయలసీమను రత్నాలసీమ చేస్తానన్నారని సీఎం ఎద్దేవా చేశారు. తమ పదేళ్ల పాలనలో కృష్ణా బేసిన్‌లోని ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులను కేసీఆర్ పూర్తి చేయలేదని విమర్శించారు. పదేళ్లలో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు కేసీఆర్ కేవలం రూ. 11,255 కోట్లు, భూ నిర్వాసితులకు రూ. 3,315 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, తాము మూడేళ్లలోనే రూ. 6,767 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. పదేళ్లలో మరో రూ. 10 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే చాలా ప్రాజెక్టులు పూర్తయ్యేవని, ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే ఏపీ నీళ్లు తరలించుకుపోతోందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల అంశంపై తాము ఇప్పటికే ప్రధానిని రెండుసార్లు కలిశామని, అన్ని ఆధారాలు, జీవోలతో బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తిప్పికొడతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఈ వివాదంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందిస్తూ, ఏపీ నిర్మిస్తున్న పల్నాడు వాటర్ గ్రిడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉందని, నల్లగొండ జిల్లా నీటి ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైందని ఆరోపించారు...

80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026..

భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్‌యూ) ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ సమ్మిట్ వేదిక, వివిధ హాళ్లు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణ తీరుతెన్నులను ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమ్మిట్‌లో భాగంగా రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌ల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ రంగాల నుంచి దాదాపు వెయ్యికి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొననున్న నేపథ్యంలో వారికి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతినిధులు సులభంగా ప్రవేశించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ నిర్వహిస్తున్న ఈ సదస్సులో ఆహ్వానాలు పంపే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతినిధులతో అత్యంత మర్యాదగా ఉండేలా విధుల్లోని అధికారులకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యమైన ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబులకు అప్పగించాలని ఆదేశించడంతో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానించాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కాకతీయుల శిల్పకళ, సమ్మక్క సారలమ్మ ఆలయ తోరణాల నమూనాలు, సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, రాష్ట్రానికి చెందిన భౌగోళిక సూచీ (జీఐ) గుర్తింపు పొందిన ఉత్పత్తులు, చేనేత, రాష్ట్ర అభివృద్ధి, గాంధీ నరోవర్ ప్రాజెక్టు తదితర భవిష్యత్ ప్రణాళికలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రక్షా ఎక్స్‌పోలో భాగంగా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అవకాశం కల్పించాలని సూచించారు. క్లైమేట్ కాంక్లేవ్‌లో సద్గురు జగ్గీ వాసుదేవ్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, ప్రపంచ స్థాయి నిపుణులు ప్రసంగించనుండగా, స్థానికంగా ఉన్న ఇక్రిశాట్ వంటి సంస్థల శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలని, గ్రీన్ ఎకానమీ పెట్టుబడులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో యూకే, యూరోపియన్ పెవిలియన్లు, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రదర్శనలతో పాటు ఐఎస్‌బీ, ఐఐటీ హైదరాబాద్, నల్సార్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రతినిధులు అంతర్జాతీయ అతిథులతో చర్చించేందుకు వీలుగా స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 7న అంతర్జాతీయ విద్యావేత్తలతో ఫ్యూచర్ స్కూల్స్ అంశంపై, డిసెంబర్ 8న విద్యానంస్థల్లో సంస్కరణల అంశంపై జరిగే ప్రత్యేక చర్చల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఇండియా జాయ్ 2026 కాంక్లేవ్‌లో భాగంగా అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలతో సహా దాదాపు 150 విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల కంపెనీలు ప్రదర్శనలు ఇవ్వనున్నాయి.

కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ

బహిరంగ మార్కెట్‌లో కిలో రూ. 50 నుంచి రూ. 55 వరకు ధర పలికే నాణ్యమైన సన్నబియ్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, వాటిలో సుమారు కోటి ఆరు లక్షల కుటుంబాలకు, దాదాపు 3.42 కోట్లకు పైగా లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్నట్లు వివరించారు. కుటుంబంలోని ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున లెక్కగట్టి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇంత పెద్ద సంఖ్యలో కుటుంబాలకు సన్నబియ్యం అందజేయడం రాష్ట్ర, దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమని పేర్కొన్నారు. గతంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, మిల్లర్ల దందాలకు అడ్డుకట్ట వేస్తూ, పేదలు కూడా నాణ్యమైన సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ పకడ్బందీగా సాగేలా పౌరసరఫరాల శాఖ చర్యలు తీసుకుంటోంది. లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద బయోమెట్రిక్ లేదా ఈ-పాస్ ధ్రువీకరణ ద్వారా తమ నెలవారీ కోటాను పొందవచ్చు. గతంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా దాదాపు 53 నుంచి 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతు భరోసా వంటి పథకాలతో పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు..

కోటి ఓట్లు, 90 సీట్లు అన్నది పెద్ద జోక్..

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, ఇండియా కూటమి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, అరాచకత్వాన్ని అంతం చేయండి అనే నినాదంతో వైశ్యభవన్ నుంచి టవర్ సర్కిల్, శాస్త్రీ రోడ్డు మీదుగా కమాన్ చౌరస్తా వరకు భారీ జనసందోహం నడుమ ఈ యాత్ర సాగింది. సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్ర వనరులను దుర్వినియోగం చేస్తూ కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ అధిష్టానానికి ఏటీఎంలా మార్చారని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇండియా కూటమి అనవసర రాద్ధాంతం చేస్తోందని, నకిలీ ఓట్లను తొలగించే ప్రక్రియను ఓటు చోరీ అంటూ తప్పుబట్టడం సరికాదని మండిపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కొదమసింహంగా అభివర్ణించారు. నబీన్ చూపుల్లో పదును ఉందని, ఆయన పక్కన నిలబడితేనే వేడి తెలుస్తోందని కొనియాడారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో కార్యకర్తలు ఏళ్ల తరబడి లాఠీ దెబ్బలు తింటూ పోరాడుతున్నారని గుర్తు చేశారు. ఓటర్ల జాబితా నుంచి మూడు కోట్ల మంది చనిపోయిన వారి పేర్లు, 2014కు ముందు అక్రమంగా దేశంలోకి వచ్చిన నాలుగు కోట్ల మంది చొరబాటు దారుల పేర్లు తొలగిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లు, కోటి ఓట్లు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయని పార్టీకి ప్రజలు ఎందుకు ఓటు వేస్తారని నిలదీశారు. ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. నషా ముక్త్ భారత్ కోసం ప్రధాని మోదీ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ కేంద్రంలో దాదాపు పన్నెండేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న అసహనంతోనే కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికే ఈ మహా పాదయాత్ర చేపట్టామని ఆయన స్పష్టం చేశారు...

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సీపీ మహేష్ భగవత్ ఆకస్మిక తనిఖీలు

పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించిన సీపీ, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఇదే సందర్భంగా దేశంలోనే మొట్టమొదటి ఏఐ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో, దాని ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లు, పురోగతిపై కూడా సీపీ మహేష్ భగవత్ సమీక్ష నిర్వహించారు...



కృష్ణా బోర్డు భేటీలో వాడీవేడి చర్చ..

కృష్ణా డెల్టాకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి చుక్క నీటిని కూడా విడుదల చేసే అవకాశం లేదని కేఆర్ఎంబీ సమావేశంలో తెలంగాణ తేల్చి చెప్పింది. ఈ మేరకు హైదరాబాద్‌లో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించింది. నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం 45 టీఎంసీలే ఉండగా వచ్చే జులై వరకూ వాటినే జాగ్రత్తగా వాడుకోవాలని తెలంగాణ ఈఎన్సీ చెప్పారు. 45 టీఎంసీల్లో 5 టీఎంసీలు ఆవిరయ్యే అవకాశం ఉండగా హైదరాబాద్ తాగునీటి కోసమే జులై వరకూ 15 టీఎంసీలు కావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఏపీలోని కృష్ణా డెల్టాకు నీళ్లు కావాలని వారు పట్టుబట్టగా ఎట్టి పరిస్థితుల్లో సాగర్ నుంచి తాగునీటిని కుడి, ఎడమ కాల్వల కోసమే వాడాలని చెప్పామని ఈఎన్సీ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీలో 19 టీఎంసీలు కావాలని ఏపీ ప్రభుత్వం కోరింది. ఫిబ్రవరి నాటికి 21 టీఎంసీలు కావాలని తెలంగాణ కోరింది. పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని తెలంగాణ లేవనెత్తగా గ్రామీణ నీటిసరఫరాశాఖ పనులు తమకు తెలియవని ఏపీ చెప్పడం గమనార్హం. ఇరు రాష్ట్రాల వాదనలు విన్న కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నీటి కేటాయింపులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే సమావేశాన్ని ముగించింది. ఇరు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నీటి విడుదలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం మరోమారు ఎలాంటి నిర్ణయానికి రాలేకపోయింది. దాంతో మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించారు. తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ నుంచి 9 టీఎంసీలు ఇవ్వాలన్న ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తిపై రెండు దఫాలుగా భేటీ సుదీర్ఘంగా సాగింది. సాగర్ నుంచి 9 టీఎంసీలు, కృష్ణా డెల్టాకు మరో పది టీఎంసీలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కోరింది. అటు ఫిబ్రవరి వరకు తాగునీటి అవసరాల కోసం తమకు సాగర్ నుంచి 21 టీఎంసీలు కావాలని తెలంగాణ కోరింది. రెండు రాష్ట్రాలు తమ వాదనలను బలంగా వినిపించాయి. కృష్ణా డెల్టాకు 10 టీఎంసీల నీరు ఇవ్వాలన్న ఏపీ విజ్ఞప్తిపై తెలంగాణ అభ్యంతరం తెలిపింది. ఏ అవసరాల కోసం నీరు అడుగుతున్నారని ప్రశ్నించింది. డెల్టాకు రావాల్సిన హక్కుగా అడుగుతున్నామని ఏపీ ఇంజనీర్లు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో త్రిసభ్య కమిటీ సమావేశం ఎలాంటి నిర్ణయానికి రాలేదు. సాగర్‌లో కనీస నీటి వినియోగ మట్టం ఎగువన 45 టీఎంసీలు ఉన్నాయని, 5 శాతం ఆవిరి కింద పోతే 40 టీఎంసీలు మాత్రమే ఉంటాయన్న తెలంగాణ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ రమేశ్ బాబు.. పులిచింతలలో ఏపీకి తగినంత నీటినిల్వ ఉందన్నారు. పట్టిసీమ నుంచి కూడా నీరు తీసుకున్నందున కృష్ణా డెల్టాకు నీరు అడగడం సమంజసం కాదని పేర్కొన్నారు. కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వాలంటే నదీ మార్గం నుంచి ఇవ్వాలని, కృష్ణా డెల్టాకు నీరు ఇచ్చేందుకు అంగీకరించేది లేదని చెప్పినట్లు తెలిపారు. ఎండీడీఎల్ 510 నుంచి 490 వరకు కూడా వెళ్లి నీరు తీసుకోవచ్చని ఏపీ అంటోందని అది సబబు కాదని చెప్పారు. రాష్ట్రాలు కోరితే బోర్డు సమావేశం పెడతామని చెప్పారని, త్వరగా బోర్డు పూర్తి స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని లేఖ రాస్తామని తెలంగాణ ఈఎన్సీ తెలిపారు. అనుమతులు, సమాచారం లేకుండా పల్నాడు వాటర్ గ్రిడ్ పనులు చేపడుతున్నారని చెప్పామని, జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులు తమకు కూడా తెలియదని ఏపీ ఇంజినీర్లు అన్నారని తెలంగాణ అధికారులు పేర్కొన్నారు. పది రోజుల క్రితమే లేఖల ద్వారా నీటి విడుదల కోరామన్న ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి.. నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువల ద్వారా నీటి విడుదలకు అంగీకారం కుదిరిందని అన్నారు. కృష్ణా డెల్టాకు నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ అంగీకరించలేదని తెలిపారు. ఈ ఏడాది కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేయలేదని బోర్డు దృష్టికి తీసుకెళ్లామని, కేడీఎస్ అవసరాల కోసం నీటిని విడుదల చేయాలని సమావేశంలో గట్టిగా పట్టుబట్టినట్లు చెప్పారు. డెల్టాకు నీటి విడుదలపై త్వరలోనే మరోమారు సమావేశం నిర్వహిస్తామని చెప్పారని అన్నారు...

మెట్రో ఫేజ్-2 నిధులపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు..

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు సంబంధించిన ఆర్థిక సహకారం తన పరిధిలోకి రాదని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. మెట్రో రెండో దశకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) రుణం ఇస్తుందన్న విషయం తనకు తెలియదని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ ఈ వివరాలు వెల్లడించారు. మెట్రో రెండో దశకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పలుమార్లు ఢిల్లీలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి, మెట్రో రుణాలపై చర్చలు సానుకూలంగా సాగాయని జూన్ 22వ తేదీన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అప్పట్లో మెట్రో అంశం రైల్వే శాఖ పరిధిలోకి రాదని చెప్పిన అశ్వినీ వైష్ణవ్, వెంటనే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మరుసటి రోజు ఖట్టర్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. అయితే తాజాగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఐఆర్ఎఫ్‌సీ ఆర్థిక సహకారం గురించి తనకు తెలియదని చెప్పడం గమనార్హం. ఇదే సందర్భంగా బుల్లెట్ రైలు ప్రాజెక్టు ప్రగతిని మంత్రి వివరించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో బుల్లెట్ రైలు కోచ్‌లు అందుబాటులోకి వస్తాయని, మే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. దాదాపు 50 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్, విద్యుదీకరణ పనులు పూర్తి కావస్తున్నాయని, గంటకు 280 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ రైలు దూసుకెళ్తుందని చెప్పారు. అలాగే 1980ల నాటి పాత టికెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, దాదాపు 80 శాతం రైళ్ల టికెట్ల విధానంలో ఆధునిక మార్పులు తీసుకువచ్చినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు...

హెచ్ఎండీఏ, కోకాకోలా మధ్య కీలక ఒప్పందం..

హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్ వెంట ఉన్న మొక్కలకు నీరందించేందుకు ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీని ప్రకారం ప్రతిరోజూ 6 లక్షల లీటర్ల శుద్ధి చేసిన వ్యర్థజలాలను సరఫరా చేయడమే ఈ ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లోని కోకాకోలా అవిన్య ప్లాంట్ నుంచి నీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ 4 నుంచి ఎగ్జిట్ 8 మధ్య ఉన్న మొక్కలకు, హెచ్ఎండీఏ నిర్వహణలో ఉన్న ఇతర గ్రీన్ బెల్ట్‌లలోని మొక్కలకు ఈ నీటితో సాగునీరు అందించనున్నారు. పారిశ్రామిక అవసరాల తర్వాత శుద్ధి చేసిన వ్యర్థజలాలను పచ్చదనం కోసం వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. మొక్కలకు నీరందించేందుకు మంచి నీటిని వినియోగించాల్సిన అవసరం లేకుండా చర్యలు చేపట్టినట్లు వివరించారు. భూగర్భ జలాల వినియోగాన్ని తగ్గించి, మంచినీటి వనరులను కాపాడటమే లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.ఓఆర్ఆర్ వెంట పచ్చదనాన్ని ఏడాది పొడవునా కాపాడేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. హెచ్ఎండీఏ తరఫున రోహిత్ గోపిడి, కోకాకోలా సంస్థ తరఫున మాధవన్ పిళ్లై ఒప్పందంపై సంతకాలు చేశారు.

నేడే క్షీరగిరి అఖండ జ్యోతి దర్శనం



-భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలి

-హాజరు కానున్న పీఠాధిపతి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

-ముస్తాబైన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం

-ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న

పాలకుర్తి,నవంబర్ 23(తెలంగాణ పత్రిక):



కార్తీక పౌర్ణమి పురస్కరిం చుకొనిదక్షిణ భారతదే శంలో అఖండ జ్యోతిని నిర్వహిస్తున్న మూడవ దేవస్థానం పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వా మి ఆలయంలో మంగళవారం 'అఖండజ్యోతి', గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు చేశారు. తిరువన్నామలై అరు ణాచలం స్ఫూర్తితో పాలకుర్తి ఆలయ గుట్టపై 8 అడు గుల వెడల్పు, 4 అడుగుల ఎత్తులో ప్రత్యేంగా రూపొ ందిచిన భారీ ప్రమిదలో ఒక టున్న నువ్వుల నూనె, ఆవు నెయ్యి, 2 క్వింటాళ్ల ముద్ద కర్పూరంతో అఖండ జ్యోతిని వెలిగిస్తారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల



సమక్షం లో లక్ష దీపోత్సవం, గిరి ప్రదక్షిణ, అఖం డజ్యోతి 6.00 గంటలకు ప్రారంభం అవుతుంది. అఖండజ్యోతిని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా మాత అన్నపూర్ణేశ్వరి కాశి విశ్వనాథ పీఠం పీఠాధి పతి శ్రీ స్వామి దుర్గానందపురి మహారాజ్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరు కానున్నారు. అఖండ జ్యోతి కి అవసరమై నూనె, వత్తులు, కర్పూరాన్ని భక్తుల నుంచి సేకరించారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు బందో బస్తు, అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు.

కరీంనగర్‌లో ఘనంగా రగ్బీ రైజింగ్ ప్లే టోర్నమెంట్ -- 2026

-అమ్మాయిల్లో క్రీడా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే రగ్బీ రైజింగ్ ప్లే ప్రధాన లక్ష్యం

కరీంనగర్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా సాలే నగర్‌లోని ట్రినిటీ పాఠశాల మైదానంలో ఆదివారం రగ్బీ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో, రగ్బీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మరియు రగ్బీ ఇండియా ప్రోత్సాహంతో రగ్బీ రైజింగ్ ప్లే టోర్నమెంట్ -- 2026ను ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా రగ్బీ క్రీడపై అవగాహన లేని టీనేజ్ బాలికలకు ఈ క్రీడను పరిచయం చేసి, సరైన శిక్షణ, ప్రాక్టీస్ సెషన్ల ద్వారా ఆటలోని మెలకువలు, నైపుణ్యాలను నేర్పించి, బాలికలను రగ్బీ క్రీడలో ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలో కేవలం నాలుగు రాష్ట్రాల్లో మాత్రమే అమలవుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి కరీంనగర్, ఖమ్మం జిల్లాలు ఎంపిక కావడం విశేషం. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఐదు పాఠశాలల నుంచి విద్యార్థినులను ఎంపిక చేసి, వారికి రగ్బీ క్రీడలో ప్రత్యేక శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం విద్యార్థినుల్లో పోటీతత్వం, క్రీడా నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థినులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, క్రమ శిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు మరింత పెంపొందుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రినిటీ పాఠశాల డైరెక్టర్ శ్రీమతి మమతా రెడ్డి గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి రత్నమాల గారు, కరీంనగర్ జిల్లా టి జి పేట ప్రెసిడెంట్ శ్రీ శంకరయ్య గారు, ఎూణ శ్రీ



సురేందర్ సింగ్ గారు, రగ్బీ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షులు శ్రీ గౌతమ్ రెడ్డి గారు, కార్యదర్శి శ్రీ శివకృష్ణ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, రగ్బీ వంటి క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి గ్రామీణ ప్రాంత బాలికలకు క్రీడల్లో అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థినులు మరియు నిర్వాహకులకు రగ్బీ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. బాలికల సాధికారతకు క్రీడే మార్గం -- రగ్బీ రైజింగ్ ప్లే ఒక గొప్ప ముందడుగు!

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):



ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యా దులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని సంబంధిత సమస్య పై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండ ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు వినతులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.



ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ డిఆర్ఓ కె.వై ప్రసాద్ ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి నరసింహ రావు జిల్లా వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్య శాఖ అధికారిపై అక్రమంగా సభ్యత్వం చేయాలని ఒత్తిడి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

-ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ముదిరాజ్, గంగపుత్ర సంఘం నాయకులు

జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో మత్స్య సంఘం మరియు గంగపుత్ర సంఘం నాయకులు ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లాలోని జిల్లా మత్స్య శాఖ అధికారిపై అక్రమంగా పారిశ్రామిక సహకార సంఘాలలో సభ్యత్వం చేయాలని మత్స్య శాఖ అధికారి పై ఒత్తిడి తెస్తూ ఆఫీస్ పై దౌర్జన్యం సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇప్పటి వరకు ఏ సంఘాలకు హైకోర్టు సభ్యత్వం ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వలేదని హైకోర్టు ఉత్తర్వులు ప్రకారము జిల్లా మత్స్య శాఖ అధికారి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మెదక్ జిల్లా రామాయణంపేట చెందిన పోచమల్ల వెంకటేష్ అనే వ్యక్తి జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామాల్లో తిరుగుతూ ముదిరాజు సంఘ నాయకులను గంగపుత్ర సంఘ నాయకులను రెచ్చగొడుతూ అన్నదమ్ములు లెక్క కలిసి ఉండే ఇరువర్గల సంఘ నాయకుల మధ్యలో గొడవలు సృష్టిస్తూ యువకులను రెచ్చగొడుతూ జిల్లా అధికారి సభ్యత్వం ఎందుకు ఇవ్వడం లేదని ఇరు వర్గాలను ప్రేరేపిస్తున్నాడు. కనుక గొడవలు జరుగుతే ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు తెలియజేస్తున్నారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా రామాయణపేటకు చెందిన వ్యక్తి పోచమల్ల వెంకటేష్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోగలరని సంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు తోకల రవీందర్ అయితరేణి కొమురయ్య మంగలిపెల్లి లక్ష్మణ్ తోకల ప్రభాకర్ రోడ్డ రాజు రమేష్ తోకల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్

-19 స్విమ్మింగ్ ఎంపిక పోటీలు.





కరీంనగర్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక

కరీంనగర్: జిల్లా క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 స్విమ్మింగ్ ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాల, జ్యోతినగర్, కరీంనగర్‌లో బాలబాలికల విభాగాల్లో ఈ పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలను సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ సంతోష్ కుమార్, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్. బన్సీలాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ క్రీడలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పోటీల నిర్వహణలో పీడీలు అశోక్, విష్ణువర్ధన్, రాజశేఖర్, నరేష్, రాజు, శ్రీనివాస్, కోచ్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు!

ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ముధోల్:23నవంబర్(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని ఎంపీవో శివకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, రైతు వేదిక లో ఇన్సూరెన్స్ నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించి మా ట్లాడారు. కుటుంబానికి ఆర్థిక భరో సా కల్పించే లక్ష్యంతో అమలు చేస్తు న్న పథకాన్ని తప్పకుండా చేసుకోవా లన్నారు. ఈ బీమా పథకానికి ఆధా ర్ కార్డు, రేషన్ కార్డుతో కార్యాల యానికి వచ్చి దరఖాస్తులు చేసుకో వాలన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుం డా, ప్రతి అర్హత ఉన్న కుటుంబం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని పొందాలన్నారు. అదేవిధంగా నయాబాది,శివాలయాల్లో మరో రెండు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్ తెలిపారు.గ్రామపంచాయతీ ఈవో అస్వర్ అలీ, వార్డు సభ్యులు అఫ్రో జ్ ఖాన్,అబ్దుల్ ఖలీక్,నాయకులు ఇమ్రాన్ ఖాన్, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు



కల్వకుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి.మండలం.చంద్రధన గ్రామంలో ఈరోజు 5,3 వార్డులకు సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను లిగ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ సుధాకర్, ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి,వార్డు సభ్యులు ఓర్సు అంకుష్,వడ్డే బాల్ రాజ్,ఈటమోని అజయ్ ,ముసిలి పార్వతమ్మ వెంక టయ్య, మాజీ సర్పంచ్ బేగరి రాములు,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం ఉపాధ్యక్షులు నిదు రం కొమురయ్య, నిదురం చెన్నయ్య,ఆవులబాలకిష్టయ్య,కుమ్మరి మహే ందర్, ఆవుల గణేష్, సొల్లు రాజు,కొత్త దశరథ్,బేగరి రామకృష్ణ, పర్వతా లు. భాస్కర్,మైస గాళ్ల అశోక్,శ్రీను,మల్లయ్య,యాదయ్య,అశోక్, పాండు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

36వ వార్డులో ఇందిరమ్మ జీవిత భీమా కార్యక్రమం

-లబ్ధిదారులకు పథకంపై అవగాహన కల్పించిన వార్డు కౌన్సిలర్ కోరే జయ గంగమల్లు



జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని 36వ వార్డులో ఇందిరమ్మ జీవిత భీమా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కోరే జయ గంగమల్లు ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు, వార్డు ప్రజలకు ఇందిరమ్మ జీవిత భీమా పథకానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల వివరాల నమోదు అవసరమైన దరఖాస్తు ప్రక్రియ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీవిత భీమా నమోదు అధికారి గంగ నర్సయ్య స్థానిక మహిళలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-బాధితులకు సత్వర న్యాయం జరిగేల అధికారులకు ఆదేశం



జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పీ తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

-రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

-జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు పోచిరాం



పోతంగల్, తెలంగాణ పత్రిక, నవంబర్ 23:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జరుగుతున్న జాప్యంపై జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు పోచిరాం పోతంగల్ లో మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసి, రైతుల నుంచి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు పోచిరాం మాట్లాడుతూ.... ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని, రోజుల తరబడి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను నిరీక్షణలో ఉంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటను విక్రయించుకోవడానికి పడుతున్న అవస్థలను అధికారులు గుర్తించాలని కోరారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చందర్ తహసిల్దార్ సందీప్ రైతులు రావు సాబ్ శంకర్ సుధా నర్సింలు గంగాధర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణంలోని మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యం

-మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి

-భవానీనగర్ లో డ్రైన్ సిసి రోడ్డు పనులకు భూమి పూజ

జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని 9వ వార్డు భవానీనగర్ లో (టియుఎఫ్ఐడిసి) నిధుల ద్వారా సుమారు రూ.16 లక్షల వ్యయంతో 250 మీటర్ల పొడవున నిర్మించ నున్న సీసీ డ్రైన్ పనులకు మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ భవానీనగర్ ప్రాంత ప్రజలు గత 18 సంవత్సరాలుగా డ్రైన్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఈ నిర్మాణ పనులతో వారి సమస్యకు పరిష్కారం లభించనున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే సంజయ్ సహకారంతో పట్టణంలోని 50 వార్డుల్లో సుమారు



రూ.62 కోట్ల (యుఐడిఎఫ్) నిధులతో సీసీ డ్రైన్లు సీసీ రోడ్ల మౌలిక సదుపాయాల కల్పన నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారముతో మున్సిపల్ పాలకవర్గం అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపా



యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ పిట్ట ధర్మరాజు గట్టు సతీష్ బండ శంకర్, కౌన్సిలర్లు వారణాసి మల్లవ్వ ప్రశాంత్ చెట్టే గంగాధర్ డీఈ అరుణ్ ఏఈ దివ్య కాంట్రాక్టర్ భాస్కర్ రావు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు తానూర్ లో జాతర కుస్తీ పోటీలు



-ముగిసిన అఖండ హరినామ సప్తహ

-సమాజహితానికి కృషి చేయాలి

-కీర్తనలతో హితబోధ చేస్తున్న: పరమేశ్వర్ మహారాజ్

తానూర్:23నవంబర్(తెలంగాణ పత్రిక)

ప్రతి మనిషిలో దేవుడు ఉన్నాడని కష్టాల్లో ఉన్న వారిని సాయం చేయడం దైవ కార్యాల్లో ఒకటని పరమేశ్వర్ మహారాజ్ అన్నారు. కార్తీక మాస విఠలేశ్వరుని ఆలయ వార్షికోత్సవాలు పురుష్కరించుకొని ఆలయంలో 8వ రోజు ఉదయం కాల కీర్తన నిర్వహించారు. సన్మార్గాలను అనుసరిస్తూ సమాజ హితం కోసం కృషి చేయడం ఒక తపస్సే అన్నారు.నేడు పాశ్చాత్య పోకడాలతో మన సంస్కృతి సంప్రదాయాలు ప్రమాదంలో పడుతున్నాయని వాటిని అధిగమించాలని



హితభోద చేశారు. సంప్రదాయ మరాఠీ భజనలు సంకీర్తన ఆద్యంతం శ్రోతలను ఆకట్టుకున్నాయి.

భజన మండలిని సత్కరించిన ఆలయ కమిటీ :

సప్తహం కార్యక్రమం భజన దిండి భక్తిశ్రద్ధలతో కీర్తనలు పవిత్ర గ్రంథం అయిన జ్ఞానేశ్వరి పారాయణం చేశారు. ప్రతిరోజు భగవంతుని నమస్కరణ చేయాలని భజన గురువులు విఠల్ గురుజీ, రాందాస్ గురుజీ, పిలుపునిచ్చారు. అలాగే ఆలయ కమిటీ, గ్రామస్తులు ,ఆధ్వర్యంలో భజన మండలి ఘనంగా సత్కరించారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు: ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతుల పోశెట్టి

జాతర కుస్తీ పోటీలను సందర్భంగా ఆలయ కమిటీ , గ్రామ అభివృద్ధి కమిటీ, ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు



చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ, ఆధ్వర్యం లో అంతర్రాష్ట్ర మల్లయోధుల కుస్తీ పోటీలు ప్రారంభించున్నాట్లూ ఆలయ కమిటీ అధ్యక్షుడు పోశెట్టి పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన మల్ల యోధులకు మొదటి బహుమతి నగదు తో పాటు వెండి కడియం అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కల్వకుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక

కొల్కులపల్లి గ్రామంలో పద్మావతి మెడికల్ క్లినిక్ దగ్గర కొలుకులపల్లి11 వ వార్డు సభ్యులు పోలే మహేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాడుగుల మండలంలోని కొల్కులపల్లి గ్రామంలో డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్కులపల్లి 11 వ వార్డు సభ్యులు పోలే మహేష్ ఆధ్వర్యంలో వాసవి ఐ హాస్పిటల్, లక్డీకాపూల్, హైదరాబాద్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండలంలోని 300 మంది ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు అందులో 80 మందికి కంటి ఆపరేషన్ ఉన్నాయి వాల్లను మరో రెండు రోజులు గడువు తీసుకొని హైదరాబాద్ లోని వాసవి ఐ ఆసుపత్రి లో ఆపరేషన్ చేస్తారని డాక్టర్స్ తెలిపారుఅ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్



రెడ్డి గారు, మాజీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం బట్టు ధర్మారెడ్డి, న్యూ తక్షశిల హైస్కూల్ చైర్మన్ గోపిడి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య, సుధీర్ గౌడ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమళ్ల సుభాష్, పుప్పాల గిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కేక్ కట్ చేసి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని

నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలే మహేష్ ముందుండి ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. ప్రజల ఆరోగ్యమే సమాజ ప్రగతికి పునాది. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , సుధాకర్ , పడాల శివ, పడాల అనిల్, కృష్ణ య్య, ఆజి, తదితరులు పాల్గొన్నారు.

యువత దేశభక్తి భావంతో సన్మార్గంలో పయనించాలి

-పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఆత్మకూర్, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

యువత సన్మార్గంలో పయనిస్తూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ పిలుపునిచ్చారు. గ్రామాల్లో సామాజిక మార్పు తీసుకురావడంతో పాటు కుటుంబ వ్యవస్థ బలోపేతానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని పార్వతీ దేవి సమేత మహాదేవ స్వామి పంచకూట శివాలయాన్ని సోమవారం ఆయన సందర్శించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామ ప్రముఖులు, భక్తులతో సమావేశమై పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీధర్ జీ మాట్లాడుతూ గ్రామాల్లో పంచ పరివర్తన సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కుటుంబాల్లో ఐక్యత, పరస్పర ప్రేమానురాగాలు పెంపొందించేలా గ్రామ ప్రముఖులు చొరవ చూపాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో యువతకు తగిన ప్రాధాన్యత కల్పించి వారిలో సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని పేర్కొన్నారు. ధార్మిక విలువలను పునాదిగా చేసుకుని సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ విష్ణుష్ జీ, జిల్లా ప్రచారక్ విష్ణు జీ, జిల్లా సహకార్యవాహ ఉప్పునూతుల శంకర్, శివాలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, అర్చకులు రవీందర్ శర్మ, కమిటీ సభ్యులు రాజేష్ కుమార్, శివప్రసాద్, వెంకటేశ్వర్లు, మల్లేశం, వెంకట్ రెడ్డి, రంజిత్, సాయి సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా అందేలా ఖచ్చితమైన వివరాల సేకరణ







-ఎస్.ఐ.ఆర్‌లో అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి

-2027 గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలి

-డిజైన్ ఆమోదాలు పెండింగ్‌లో ఉన్న పనులకు వెంటనే అనుమతులు పొందాలి

-రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ, ఇందిరమ్మ బీమా శిబిరం, మంథని పుష్కర ఘాట్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా లబ్ధిదారుల పేర్లు, నామినీ వివరాలను ఖచ్చితంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సంబంధించి ఏర్పాటు చేసిన శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ 2026 ప్రక్రియలో భాగంగా గైర్హాజరు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన మరణించిన ఓటర్ల జాబితాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ జాబితాల్లో పేర్లు ఉన్నప్పటికీ సంబంధిత ఓటర్లు గ్రామంలోనే నివసిస్తున్నట్లు క్షేత్రస్థాయిలో గుర్తిస్తే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వారి నుంచి వెంటనే ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో నిర్ధారించుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో జాబితాలను పరిశీలించాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని, ఓటరు జాబితాలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా అందేలా ఖచ్చితమైన వివరాల సేకరణ

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సంబంధించి ఏర్పాటు చేసిన శిబిరాన్ని పరిశీలించి, ప్రతి కుటుంబం నుంచి లబ్ధిదారుని పేరు, నామినీ వివరాలను తప్పనిసరిగా సేకరించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో అర్హులైన కుటుంబాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. లబ్ధిదారుని పేరు, కుటుంబ వివరాలు, నామినీ పేరు, లబ్ధిదారునితో నామినీకి ఉన్న సంబంధం తదితర వివరాలను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సరిపోల్చుకొని నమోదు చేయాలని సూచించారు.వివరాల నమోదు సమయంలో పేర్లలో అక్షర దోషాలు, అసంపూర్ణ సమాచారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భవిష్యత్తులో బీమా క్లెయిమ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని, శిబిరాలకు రాని కుటుంబాలను గుర్తించి వారి వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు.

పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలి

అనంతరం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి, ఇంకా ప్రారంభం కావాల్సిన పనులు, డిజైన్ ఆమోదాలు పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,

2027 గోదావరి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన అభివృద్ధి పనులన్నింటినీ వేగవంతం చేయాలని ఆదేశించారు. డిజైన్ ఆమోదాలు పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధిత శాఖల అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి వెంటనే అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ప్రారంభమైన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కాంట్రాక్టర్లు నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు సురక్షితమైన స్నాన సౌకర్యాలు, తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, మరుగుదొడ్లు, రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రత తదితర మౌలిక సదుపాయాలను ముందస్తుగా కల్పించేలా ప్రణాళికా బద్ధంగా పనులు చేపట్టాలని సూచించారు. పుష్కరాలకు ముందే అన్ని పనులు నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో రామగిరి తహసిల్దార్ సుమన్,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



రెబ్బెన, నవంబర్ 23(తెలంగాణ పత్రిక)

మధుమేహ వ్యాధి రాకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ లయన్ విజయ కుమారి కోరారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రెబ్బెనలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు మధుమేహ పరీక్షలు నిర్వహించి మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి అధ్యక్షుడు సంజీవ్ కుమార్ లైన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ మహేందర్ సురేష్ మేఘన మంజు తిరుపతి పాల్గొన్నారు.

ఓ ఆర్ ఆర్ పై నుండి అదుపుతప్పి కింద పడిపోయిన సిమెంట్ కంటైనర్

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ లోని ఔటర్ రింగ్ రోడ్ 17 చెన్నమ్మ హోటల్ సమీపంలో సోమవారం నాడు ఉదయం సిమెంట్ లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి కింద పడిపోయిందని సమాచారం అందుకున్న శంషాబాద్ ఆర్జిఐఏ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి చూడగా అక్కడ లారీ ఔటర్ రింగ్ రోడ్ పైనుంచి అదుపుతప్పి కింద పడిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండ సర్వీసు రోడ్డుపై నుండి లారీని పక్కకు తరలించారు.సిమెంటు లోడుతో కోదాడ నుంచి బయలుదేరి కోకాపేట్ వెళ్తుండగాచెన్నమ్మ హోటల్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.. ప్రమాద తీవ్రతకు లారీ రెండు భాగాలుగా విడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురక్షితంగా బయటపడినట్లు తెలిపారు ఎటువంటి ప్రాణా నష్టం జరగనట్లు పోలీసులు తెలిపారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)





అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన కే లింగయ్య గ్రామ శివారు సర్వే నెంబర్ 92,93 లో సర్వే కోసం కోరుతూ మే 22న దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు సర్వే కాలేదని తన భూమిలో సర్వే చేయించి హద్దురాలు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ వెంటనే సర్వే చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని కు చెందిన బి.రజిత తనకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలం ఉందని తనకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన రామచందర్ రెడ్డి నాలుగు సంవత్సరాలుగా బోదకాలు వ్యాధితో బాధ పడుతున్నానని తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన పి.భవాని ప్రభుత్వం పేద కుటుంబాలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారని తమకు ఇప్పటివరకు ఆ పథకం లబ్ధి అందలేదని తమ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించే గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కమాన్ పూర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ



కోటగిరి, తెలంగాణ పత్రిక, నవంబర్ 23:



కోటగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ తో పాటు స్థానిక నాయకులు, మండల అభివృద్ధి అధికారి విష్ణు హౌసింగ్ ఏఈ మాధవరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీటీసీ పొట్ట మనోహర్ శ్రీనివాస్ కప్ప గణేష్ అధికారులు మండల అభివృద్ధి అధికారి విష్ణు హౌసింగ్ ఏఈ మాధవరెడ్డి గ్రామ కార్యదర్శి సందీప్ , వార్డు సభ్యులు, గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలకు రూ.30 వేల ఆర్థిక సహాయం

-అర్హులైన చర్చి కమిటీలు దరఖాస్తు చేసుకోవాలి

-జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ--2026 సందర్భంగా క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం చర్చిలకు వైట్ వాషింగ్ (సున్నం వేయడం), విద్యుత్ దీపాలంకరణ నిమిత్తం ఒక్కో చర్చికి రూ.30,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన ఒక్కో చర్చికి రూ.30,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఇందులో వైట్ వాషింగ్ కోసం రూ.20,000, విద్యుత్ దీపాలంకరణ కోసం రూ.10,000 కేటాయించినట్లు వివరించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్చి తప్పనిసరిగా రిజిస్టర్ అయి ఉండాలని, గుర్తింపు పొందిన చర్చి కమిటీ ఉండాలని తెలిపారు. చర్చి కమిటీ పేరిట బ్యాంకు ఖాతా ఉండాలని, చర్చి పేరిట ఖాతా లేని పక్షంలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అధ్యక్షుడు, కార్యదర్శి లేదా కోశాధికారి పేరిట ఉన్న ఉమ్మడి బ్యాంకు ఖాతాను పరిగణనలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. అర్హత కలిగిన చర్చి కమిటీ అధ్యక్షుడు లేదా కార్యదర్శి మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2026 సంవత్సరంలో కొత్తగా దరఖాస్తు చేసుకునే అర్హత కలిగిన చర్చిలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. కేటాయించిన లక్ష్యం పూర్తికాని పక్షంలో మాత్రమే 2025 సంవత్సరంలో ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందిన చర్చిలను కూడా పరిగణనలోకి తీసుకుంటారని వివరించారు.అర్హత కలిగిన చర్చి కమిటీల అధ్యక్షులు లేదా కార్యదర్శులు నవంబర్ 30, 2026లోగా తెలంగాణ రాదీవీమీ అధికారిక వెబ్‌సైట్ ప్లేజూం:7/స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ/ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేసిన అనంతరం దాని ప్రింట్ కాపీతో పాటు చర్చి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం, చర్చి కమిటీ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర అవసరమైన పత్రాలను జతచేసి జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో గరిష్టంగా 25 చర్చిలను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని, సంబంధిత కమిటీల పరిశీలన అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం తుది ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు.కావున పెద్దపల్లి జిల్లాలోని అర్హత కలిగిన క్రైస్తవ చర్చి కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నవంబర్ 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్ కోరారు.

ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్, 23

జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్ రాహుల్ షేర్మా ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 65 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని, అర్జీలపై తీసుకున్న చర్యలు మరియు పరిష్కార స్వభావాన్ని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరి కృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యార్థులకు యూనిఫామ్, షూస్ అందజేసిన

- ఏఎమ్ఓ ప్రభాకర్ రెడ్డి



ఖమ్మం జిల్లా ప్రతినిధి: నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

కొడిజర్ల మండల పరిధిలోని రామనర్సయ్య గ్రామపంచాయతీలో యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం గ్రామ సర్పంచ్ మాలోత్ కిరణ్, ఎంఈఓ అబ్రహంతో కలసి యూనిఫామ్ దుస్తులతోపాటు షూస్ అందించారు. అనంతరం విద్యార్థులతో ఆటల పరికరాలను పరిశీలించి జారుడు బల్ల, గుర్రాల ఉయ్యాలలను విద్యార్థులతో ఆడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. విద్యను, క్రీడలను సమపాళ్లలో బోధిస్తూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈఓ అబ్రహం మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. చాలామంది స్తోమత లేకపోయినా వేలల్లో, లక్షల్లో, ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారని తద్వారా అప్పుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు శారీరక దృఢత్వం కలిగిన ఆటల పోటీలు ఉంటాయని అన్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా విద్యాశాఖ ఉన్నత అధికారులు తీసుకున్న ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్. ఖాదర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జ్యోతి, మురళీకృష్ణ, వీరాచారి, సిఆర్పి నాగరాజు పాల్గొన్నారు.

చంద్రధనలో ఇందిరమ్మ కుటుంబ భీమా పథకంపై ప్రజలకు అవగాహన

కల్వకుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం గురించి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయమని, పేద కుటుంబాలకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఉండేందుకే ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రామపంచాయతీ వద్ద తమ రేషన్ కార్డు, తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను తీసుకువచ్చి ఇందిరమ్మ కుటుంబ భీమా నమోదు చేసుకోవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. నమోదు విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే నాయకులను సంప్రదించాలని, గ్రామంలో ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాములు, , వార్డు సభ్యులు అయ్యన్న గౌడ్, సత్యయ్య ,కోత్త మహేష్, కిట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్కి రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెద్ద షాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ వై సురేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు డి బాలరాజు, సి రాఘవేందర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్విచక్ర వాహనాలను హెల్మెట్ ధరించి నడపడం కార్లలో సీట్ బెల్ట్ ధరించి అతివేగం లేకుండా వాహనాన్ని నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని వివరించారు.ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి తెలియని లింకులను క్లిక్ చేయకుండ ఓటీపీలు, పాస్వర్డు ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. వాట్సాప్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్ వంటి సోషల్ మీడియా వేదికలను సురక్షితంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఆన్లైన్లో పరిచయాలు పెంచుకోకూడదని, వ్యక్తిగత వివరాలు ఫోటోలను ఇతరులతో పంచుకోవద్దని విద్యార్థులకు తెలిపారు. మాదకద్రవ్యాల పట్ల అప్రమాదంగా ఉండాలని, గంజాయి మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం పై కలిగే దుష్ప్రభావాలు విద్యార్థుల చదువు భవిష్యత్తుపై పడే అవకాశం ఉందని ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు వివరించి చెప్పారు. పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. బాలికలపై లైంగిక వేధింపులు, వ్యక్తిగత భద్రత అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి విద్యార్థులకు వివరించారు అత్యవసర పోలీస్ సహాయం నిమిత్తం 112 సైబర్ నేరాల హెల్ప్ లైన్ కోసం 1930 మాద కద్రవ్యాల నియంత్రణ హెల్ప్ లైన్ కోసం 1908ను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పోలీసులు విద్యార్థులకు సూచించారు .

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో దివ్యాంగులకు రిజర్వు చేయబడిన 19 బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన దివ్యాంగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగ ఖాళీలలో ఆఫీస్ సబార్డినేట్ 08, వాచ్‌మెన్ 02, కుక్ 02, కామాటి 01, పబ్లిక్ హెల్త్ వర్కర్ 04, స్వీపర్ 01, తోటి 01 పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఇవి గ్రూప్-xఎ కాని ఉద్యోగ ఖాళీలని పేర్కొన్నారు.ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వాచ్‌మెన్ పోస్టులకు 5వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని సూచించారు. కుక్, కామాటి, పబ్లిక్ హెల్త్ వర్కర్, స్వీపర్, తోటి పోస్టులకు చదవడం, రాయడం వచ్చి ఉండాలని తెలిపారు.సంబంధిత ఉద్యోగాలకు నిర్దేశించిన విద్యార్హతల్లో సాధించిన మార్కులు, అభ్యర్థుల అంగవైకల్య శాతం, వయస్సు ప్రాతిపదికన ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, నియమ నిబంధనలు, దరఖాస్తు ఫారాలు పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://peddapalli.telangana.gov.in లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగ అభ్యర్థులు డిసెంబర్ 10, 2026వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ఈ ఉద్యోగ అవకాశాలను అర్హులైన దివ్యాంగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9440852495 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



చేనేత కార్మికుల పింఛన్ల మంజూరులో అన్యాయం!

-2,400 దరఖాస్తులకు కేవలం 100 మందికే పింఛన్లు.. అర్హులందరికీ న్యాయం చేయాలని డిమాండ్

-ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ.. పొట్టవత్తిని సతీష్ నాయకత్వంలో కలెక్టరేట్ ఎదుట పద్మశాలీల నిరసన

జగిత్యాల జిల్లా,తెలంగాణ పత్రిక,నవంబర్ 23.



చేనేత కార్మికుల పింఛన్ల మంజూరులో తమకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ పద్మశాలీలు ఆందోళన బాట పట్టారు. పొట్టవత్తిని సతీష్ న్యాయవాది, కన్నాపూర్ సర్పంచ్ నాయకత్వంలో పద్మశాలి కులబంధువులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో జిల్లా వ్యాప్తంగా సుమారు 2,400 మంది పద్మశాలి చేనేత కార్మికులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, కేవలం 100 మందికి మాత్రమే పింఛన్లు మంజూరు చేయడంపై సంఘం నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన 2,300 మందికి పైగా దరఖాస్తుదారులకు పింఛన్లు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు.చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు మంజూరు కాకపోవడం ఆవేదనకరమని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి పింఛను మంజూరు చేసి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పద్మశాలి కులబంధువులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన చేనేత కార్మికుల అందరికీ పింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్పల్లి సుధాకర్, జగిత్యాల మాజీ పట్టణ అధ్యక్షుడు భోగ గంగాధర్, అనుమల్ల జయశ్రీ, జిల్లా నాయకులు ధనంజయి, పొట్టవత్తిని చక్రపాణి తదితరులతో పాటు జిల్లా, పట్టణ, మండల, గ్రామ స్థాయి నాయకులు, పద్మశాలి కులబంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నారెడ్డి కేశవరెడ్డి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపీ నాయకులు

మేడ్చల్ (తెలంగాణ దినపత్రిక):-



చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు రెడ్డి కేశవరెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఎల్లంపేట్--మేడ్చల్ బస్ డిపో కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్ పాల్గొని రెడ్డి కేశవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రేమ్ దాస్, ఈశ్వర్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ జీఎస్ మహేశ్, జాకట బాబురావు, బీజేవైఎం జిల్లా నాయకులు రాఘవ రెడ్డి, మాజీ సైనికులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిరాములు గౌడ్, ఆర్. స్వామి, నరేష్ గుప్తా, అత్వెల్లీ మాజీ సర్పంచ్ విభూది యాదగిరి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు రెడ్డి కేశవరెడ్డిని స్మరించుకుంటూ ఆయనకు నివాళులర్పించారు. ఆయన వర్ధంతి కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించడం ద్వారా ఆయన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

మహిళల సంక్షేమ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం బీజేపీ నాయకురాలు బచ్చు కృష్ణప్రియ

-మహిళలకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు
-సీఎం రేవంత్ రెడ్డిపై బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి విమర్శలు
-తులం బంగారం, నెలకు రూ.2,500 మహాలక్ష్మి సాయం అమలు చేయాలి.. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది

మేడ్చల్ తెలంగాణ పత్రిక 23

తెలంగాణ ఆడబిడ్డలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని, బంగారం ధరలు ఎప్పుడూ ఒకేలా ఉండవని, పెరుగుతూ తగ్గుతూ ఉంటాయని తెలిసే హామీ ఇచ్చినప్పుడు, ఇప్పుడు ఆ హామీని ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం బంగారం ధరలు తగ్గుతున్న నేపథ్యంలో తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చిన తులం బంగారం హామీని ఇప్పటికైనా అమలు చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో బాకీ పడిందని, అబద్ధపు హామీలు, మాయ మాటలతో అమాయక ప్రజలను మోసం చేయడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వ పదవీకాలం ముగియడానికి ఎక్కువ సమయం లేదని, ఈలోపైనా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని సూచించారు. లేనిపక్షంలో తెలంగాణ ప్రజలు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి మరోసారి అవకాశం ఇవ్వబోరని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదని, మహిళల సంక్షేమం పేరుతో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేయడం తగదని బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి పేర్కొన్నారు.



చంద్ర ధన లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

కల్వకుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చంద్ర ధన గ్రామంలో ఈరోజు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సొల్లు రంగమ్మ సుధాకర్ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ పథకం ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులకు రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా పరిహారం అందించడం ద్వారా ఆర్థికంగా అండగా నిలవనుంది. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలు అందించాలని సర్పంచ్ ఉప సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు అంకుష్ సత్తయ్య నాయకులు రాజేందర్ రెడ్డి మరియు ఆవుల గణేష్ మరియు గ్రామ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుశ్రీ



ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఐడీఓసీ ప్రజావాణికి 120 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల, నవంబర్, 23, తెలంగాణ పత్రిక.

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 120 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 03 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 05 దరఖాస్తు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.మండలాల్లో స్వీకరణ.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు..బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 0, చందుర్తి మండలం 0, ఇల్లంతకుంట మండలం 13, గంభీరావుపేట మండలం 04, కోనరావుపేట మండలం 01, ముస్తాబాద్ మండలం 01, రుద్రంగి మండలం0, తంగళ్లపల్లి మండలం 3, వీర్నపల్లి మండలం 2, వేములవాడ అర్బన్ మండలం 03, వేములవాడ రూరల్ మండలం 01 , ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 02 చొప్పున వచ్చాయి.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు.



రైతు సంక్షేమానికి భూసార పరిరక్షణే కీలకం

-రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి
-హైతాబాద్‌లో ఖేత్ బచావో అభియాన్ ద్వారా రైతులకు దిశానిర్దేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పర్యావరణానికి హాని కలగని వ్యవసాయ పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం హైతాబాద్ రైతు వేదికలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం, భూసార పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ యాసంగిలో వరి సాగుకు బదులుగా ఆరుతడి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారుఎప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ డి. శిరీష రైతులకు పలు వ్యవసాయ సూచనలు చేశారు. భూసార పరీక్షలు చేయించుకోవడం, భూసార ఆరోగ్య కార్డుల ఆధారంగా ఎరువులు వినియోగించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. సేంద్రియ ఎరువుల వినియోగం, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర మాట్లాడుతూ రైతులు విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా శాస్త్రీయ పద్ధతులను పాటించాలని కోరారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు తగ్గుతాయని, వాటిని సరైన పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ విధానాలతో పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా భవిష్యత్తు తరాలకు భూసారాన్ని కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రోల్ల శాంతమ్మ యాదయ్య, ఏఈవో ఆర్. రాజేశ్వరి, వార్డు సభ్యులు కావలి రవి, బుచ్చమ్మ, బుడిగారి సతీష్, రైతులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, మల్లయ్య, బాలయ్య, నర్సింహులు, బిక్షపతి, వెంకట్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వారసత్వ సంపద పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



ధర్మసాగర్, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

ప్రపంచ వారసత్వ వారోత్సవాలు--2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. తెలంగాణ చారిత్రక కట్టడాలు, వరంగల్ వారసత్వ సంపద, కోటల శిల్పకళా వైభవం, వాటి పరిరక్షణ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, వారసత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గంగాదేవి మాట్లాడుతూ చారిత్రక సంపదను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.యువ చరిత్రకారుడు అరవింద్ ఆర్య తెలంగాణలో వెలుగులోకి రాని చారిత్రక, పురావస్తు ప్రదేశాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు.అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి మంజుల, అధ్యాపకులు ప్రభాకర్, వేణు, బాబూరావు, రాములు, గణేష్, రాజేందర్, గోపాలకృష్ణ, సదానందం, వారసత్వ శాఖ పురావస్తు విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రాయన్‌పల్లిలో ఇందిరమ్మ కుటుంబ భీమా భరోసా ప్రారంభం



తెలంగాణ పత్రిక చారకొండ, నవంబర్ 23:

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ భీమా భరోసా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ భీమా భరోసా పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీమా సుల్తానా, వార్డు సభ్యులు బాలచంద్రి, జమ్ముల మాణిక్యం, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డమీ శీను, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, బాధగోని వీరయ్య గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రజావాణిలో వినతి



రాయికల్ మండల నవంబర్(తెలంగాణ పత్రిక) 23:

రాయికల్ మండల బంజారా ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం రాయికల్ మండల కేంద్రంలో 10 గుంటల భూమి కేటాయించాలని బంజారా నాయకులు ప్రజావాణిలో ఎంపీడీవో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు బంజారా ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమి కేటాయించే విషయంపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు డాక్టర్ బానవత్ తిరుపతి నాయక్, హపావత్ గంగాధర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ దరావత్ ప్రభాకర్ నాయక్, బానవత్ వెంకటేష్, బానవత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ఉచిత వైద్య సేవలతో ప్రజలకు ఆరోగ్య భరోసా చైర్ పర్సన్ శ్రీదేవి



మేడ్చల్ తెలంగాణ పత్రికా 23

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సైదోనిగడ్డ తండాలో మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై వైద్యులు సలహాలు, సూచనలు అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని చైర్ పర్సన్ శ్రీదేవి కోరారు.

బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్:తెలంగాణ పత్రికా 23

ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్ వార్డులో మాజీ ఉమ్మడి మేడ్చల్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట్ మున్సిపల్ ప్రెసిడెంట్, కౌన్సిలర్ విఘ్నేశ్వర్ రెడ్డి పాల్గొని శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సంజీవరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు అక్రమ్ పాషా మాట్లాడుతూ, శ్రీనివాస్ గౌడ్ పదవులకు అలంకారంగా కాకుండా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ప్రజా నాయకుడని కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజల కోసం చేసిన సేవలు, చూపిన సేవాభావం ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఒక నాయకుడు మరణించినా ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ఎన్నటికీ మరణించవని, ప్రజాసేవలో ఆయన వేసిన అడుగుజాడలు తమకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు చందర్ గౌడ్, భవాని వెంకటేష్ యాదవ్, మునిగొండ శేఖర్, ఆకుల రాజు, బాలు ముదిరాజ్, ఆకుల శేఖర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇండ్ల పత్రాలను మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి



ముధోల్:23నవంబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలోని కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు ఇండ్ల పత్రాలను మంజూరు చేయాలని సోమవారం ప్రజా వాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా కు అష్ట సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. కొన్నే ళ్లుగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఎస్సా రెస్పీ ముంపు గ్రామం కింద అష్ట కాలనీలో సుమారు 70 కుటుంబాలు నివసిస్తున్నాయి.లబ్ధిదారులు ఆ స్థలాల్లో ఇండ్లను నిర్మించుకొని నాలుగు దశాబ్దాలు నివాసం ఉంటున్నారన్నారు.ఇండ్లకు మంజూరు పత్రాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర రుణాలకు దూరమవుతు న్నారని కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లారు.70 ఇండ్ల కు ఇంటి పత్రాలను మంజూరు చేసి త్వరలో పంపిణీ చేయాలని వినతి పత్రం లో కోరారు.

వేములవాడ బాలనగర్ సెంటర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





-రైతు రాజు కావాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం:
మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
-దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి: ఫ్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్
-మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్.. 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ: ఆత్మ చైర్మన్ ముకుంద రెడ్డి

వేములవాడ, నవంబర్, 23, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని బాలనగర్ సెంటర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, ప్యాక్స్ చైర్మన్ వకుళాభరణం శ్రీనివాస్ అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి కలిసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారం, ప్రత్యేక చొరవతో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా ఉంటారని అన్నారు. రైతు రాజు కావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని, రైతుల కోసం రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి మాట్లాడుతూ మద్దతు ధర కోసం రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని, మద్దతు ధరకు తోడు రూ. 500 బోనస్ లభిస్తుందని, ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్ కొండ రాజశేఖర్, ప్యాక్స్ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో 2054 రోజులుగా అన్నార్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాలు

-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,నవంబర్, 23, తెలంగాణ పత్రిక.

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పేదలకు అన్నార్తులకు 2054 రోజులుగా అన్నదాన సేవలు అందించడం జరుగుతు ందని నేడు టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద అన్నార్తులకు పేదలకు మరియు భక్తు లకు అన్నదానకార్యక్రమం నిర్వ హించడం జరిగి ందని దాతలు అందించే ప్రతి రూపాయి ఆకలితో ఉన్న వారి కడుపు నింపడానికి ఉపయోగ పడుతో ందని. నేటి అన్న దాతలుగా సరిపెల్లి సాయి కిరణ్ పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మా నాన్న సరిపల్లి మల్లేశం లత దంపతులు, జిల్లా ఉత్తూరి శంకరయ్య గారి జ్ఞాపకార్థం బుస్సా కిరణ్ కుమార్ సౌమ్య దంపతులు, అల్లే భూదేవి జ్ఞాపకార్థం వీరి కుమారులు కోడళ్ళు గంగాధర్ అవినశ్రీ గణేష్ పద్మలత దంప తులు జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి సాంబశివ్ శైలజ దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత మరియు వీరి కొడుకులు కోడళ్ళు ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచ ంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు





శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని అన్నదాన కార్యక్రమా లకు సహకరిస్తున్న ప్రతి దాతలకు సేవలు అంది స్తున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సేవాభా వం కలిగిన వారు ఈమహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ ప్రతాప నటరాజు పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలి

-మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల ఇబ్బందులు తొలగించాలి: బీజేపీ మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్

తెలంగాణ పత్రిక చారకొండ, నవంబర్ 23:

చారకొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం కార్యాలయ ఆవరణలో వెంటనే పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలని బీజేపీ చారకొండ మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్ నాయి సంబంధిత అధికారులను కోరారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు భూ సంబంధిత పనులు, ధ్రువీకరణ పత్రాలు, ఇతర రెవెన్యూ సేవల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వస్తుంటారని తెలిపారు. అయితే కార్యాలయంలో మరుగుదొడ్డి సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధు లు, దివ్యాంగులు గంటల తరబడి కార్యాలయంలో వేచి ఉండే సమయంలో మరుగుదొడ్డి సదుపాయం లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం అధికారుల బాధ్యత అని, ప్రజల ఇబ్బందులను దృష్టి లో ఉంచుకుని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వెంటనే పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కామోజీ శ్రీకాంత్ నాయి సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.



రోడ్డు ప్రమాదానికి గురైన మన ప్రగతి రిపోర్టర్ రాయిశెట్టి ఉపేందర్ ను పరామర్శ

-సీనియర్ సామాజిక కార్యకర్త కొండేటి రవి

పాలకుర్తి తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నంసారయ్య.

అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని.. జర్నలిస్టులు చేర్చుకోవడం కాకుండా ఉచిత వైద్యం ఉచిత విద్య అన్ని ప్రైవేటు ఆసుపత్రులు అన్ని ప్రైవేటు స్కూళ్లలో అందించే విధంగా సంఘటితంగా కృషి చేయాలని సీనియర్ సామాజిక కార్యకర్త కొండేటి రవి లు కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన మన ప్రగతి రిపోర్టర్ రాయిశెట్టి ఉపేందర్ ను తొర్రూరు పట్టణ కేంద్రంలోని అతని స్వగృహంలో సోమవారం ప్రమార్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లకు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో రిపోర్టర్గా పనిచేసే వ్యక్తితో పాటు అతని కుటుంబ సభ్యులందరికీ అన్ని రకాల ఉచిత వైద్యం అందించాలని.. అంతేకాకుండా రిపోర్టర్గా పనిచేసే ప్రతి విలేకరి పిల్లలకు అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యా సౌకర్యం కల్పించే విధంగా జర్నలిస్టు సంఘాలు సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టు సంఘం సభ్యత్వం కోసం అవసరంలేని అక్రిడేషన్ కార్డు వైద్యం విద్య ల కోసం అక్రిడేషన్ కార్డు ప్రామాణికం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. జర్నలిస్ట్ సంఘాలు అన్ని సంఘటితమై ఇలాంటి హక్కులను సాధించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ పరామర్శలో తదితరులు పాల్గొన్నారు.

విమర్శలకు హద్దులుండాలి రాజకీయాల్లో పరస్పర గౌరవం ప్రధానం

-మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

-భోగ శ్రావణి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండన

జగిత్యాల నవంబరు 23 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రాజకీయాల్లో హుందా తనం ప్రధానమని విమర్శలు సహేతుకంగా ఉండాలి తప్ప హద్దులు దాట కూడదని కాంగ్రెస్ నాయకులు సూచించారు. జగిత్యాల పట్టణంలోని మోతే పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకురాలు శ్రావణి చేయూత పెన్షన్ల పై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ నేత కార్మికులు గీత కార్మికుల పెన్షన్ల విషయంలో బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి మాట్లాడుతున్న తీరు విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నేత గీత కార్మికుల పెన్షన్లకు ఎలాంటి వాటా అందించకపోయినా ఆ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పెన్షన్లలో కేంద్రం రాష్ట్రం వాటాల గురించి ప్రస్తావిస్తూ నేత గీత కార్మికుల పెన్షన్ల విషయంలో కేంద్రం వాటా సున్నా అని విమర్శించారు. అర్హులైన నేత గీత కార్మికులకు పెన్షన్లు అందేలా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రభుత్వంతో జిల్లా కలెక్టర్తో మాట్లాడి దరఖాస్తుల స్వీకరణకు కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా కాంగ్రెస్ నాయకులు



నిరంతరం ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. తరచూ జగిత్యాలకు వచ్చి ప్రెస్మీట్లు నిర్వహిస్తూ ఎమ్మెల్యేను ఏకవచనంతో సంబోధించడం వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని రాజకీయాల్లో మహిళలు హుందాగా సంస్కారవంతమైన భాషను ఉపయోగించాలని హితవు పలికారు. గతంలో భోగ శ్రావణి ఇతర రాజకీయ నాయకులపై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రాజకీయాల్లో మాటలకూ బాధ్యత ఉండాలని అనవసరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించారని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే గా డాక్టర్ సంజయ్ కుమార్ మళ్లి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ రైతు భరోసా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం బీడీ కార్మికులకు పెన్షన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ పాత్ర ఏమిటో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కేంద్రానికి పన్నుల రూపంలో నిధులు అందిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి జగిత్యాల నియోజకవర్గానికి అందిస్తున్న నిధులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండోసారి ఎంపీగా ఎన్నికైన అరవింద్ జగిత్యాల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో వెల్లడించాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంకా రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఉందని మిగిలిన అర్హుల పెన్షన్లను కూడా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పై ఇష్టానుసారంగా మాట్లాడడం ఉరికిస్తామని వంటి హెచ్చరికలు చేయడం తగదని ప్రజలే ఎన్నికల్లో నాయకులకు తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని భోగ శ్రావణి కావాలంటే కాంగ్రెస్ నాయకులు ఆ అభివృద్ధి పనులను స్వయంగా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో సంస్కారబద్ధంగా బాధ్యతాయుతంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ గట్టు సతీష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్ కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్ పిట్ట ధర్మరాజు మానపురి పవిత్ర మహేష్ జుంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్ పంబాల సుజాత ప్రశాంత్ రావు బోలుసాని శ్రీనివాస్ క్యాదసు నవీన్ ఖాజా కమలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రూ.3.07 కోట్ల నిధులు



-నవాబుపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపనలు

-హెల్త్ సబ్సెంటర్ ప్రారంభం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నవాబుపేట మండలంలో రూ.3.07 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపనలు చేశారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి సీసీ రోడ్లు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించడంతో పాటు, చిట్టిగిద్ద గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన నూతన హెల్త్ సబ్సెంటర్ను ప్రారంభించారు. పర్యటనలో భాగంగా చిట్టిగిద్దలో రూ.60 లక్షలతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, నవాబుపేట మండల కేంద్రంలో రూ.50 లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వట్టిమీనపల్లిలో



రూ.10 లక్షలు, దాతపురంలో రూ.46 లక్షలు, ఎత్రాజుపల్లిలో రూ.20 లక్షలు, గంగ్యాడలో రూ.50 లక్షలు, నారేగూడెంలో రూ.10 లక్షలు, పూలపల్లిలో రూ.30 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు వైద్య సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు దశలవారీగా నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్యసాయి బాబా ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు అడువాల జ్యోతిలక్ష్మణ్

-వృద్ధులకు దుప్పట్లు సైకిళ్లు మహిళలకు కుట్టుమిషన్లు పేదలకు బియ్యం పంపిణీ

జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని శివవీధిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యసాయి బాబా ఆశయాలకు అనుగుణంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు అవసరమైన వారికి సైకిళ్లు మహిళలకు కుట్టుమిషన్లు నిరుపేద కుటుంబాలకు



బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ సేవే మానవత్వానికి ప్రతిరూపమని ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి



ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ సేవ మానవత్వం అనే సూత్రాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి సిమెంటు అందజేసిన ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి మున్సిపాలిటీ 14వ వార్డు, గాంధీ నగర్ కాలానికి చెందిన మహ్మద్ జంగీర్ ఇంటి నిర్మాణం సిమెంట్ చేసుకోలేక మధ్యలో నిలిచిపోయిన విషయాన్ని 14వ వార్డు కౌన్సిలర్ బావాండ్ల మంజుల మధు ,కల్వకుర్తి బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మధు లిరాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా జంగీర్ ఇంటికి సిమెంట్ ఈరోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావాండ్ల మధు, కల్వకుర్తి మున్సిపల్ మాజీ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భగత్ సింగ్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్,గంప శ్రీనివాసులు, ఊరుకొండ సర్పంచ్ మేకల మంజుల శ్రీనివాసులు, వెంకటాపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు యాదయ్య గౌడ్,విష్ణు,కంఠం రవీందర్,తుర్కలపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ శేఖర్ గౌడ్,గాంధీ నగర్ కాలనీ బ్రాహ్మ చారి,చోటు, రావుఫ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి భక్తు అఖీరా ఎంపిక

కరీంనగర్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక



స్థానిక వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి అఖీరా ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పి.ఈ.టి. బత్తిని శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ నెల 24 నుండి 28వ తేదీ వరకు మహారాష్ట్రలోని షిరిడీలో నిర్వహించనున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో అఖీరా తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించను ంది.ఈ సందర్భంగా విద్యార్థి అఖీరాను పాఠశాల చైర్మన్ డాక్టర్ పోల్సాని సుధాకర్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రితీష్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ లలిత కుమారి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థికి శిక్షణ అందించిన పి.ఈ.టి. బత్తిని శ్రీధర్ గౌడ్ను కూడా పాఠశాల యాజమాన్యం అభినందించింది. జాతీయస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

వృద్ధురాలికి వీల్ చైర్ అందజేత

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వృద్ధురాలు



రాజన్న సిరిసిల్ల, నవంబర్,23, తెలంగాణ పత్రిక.

వృద్ధురాలి ఇబ్బందిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పందించి.. సమస్యకు పరిష్కారం చూపారు.సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్ కు చెందిన కొండ లలితవ్వ వృద్ధురాలు సోమవారం ఐడీఓసీకి రాగా, ఆమెతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తక్షణమే స్పందించి కొండ లలితవ్వకు వీల్ చైర్ అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వృద్ధురాలికి వెంటనే వీల్ చైర్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తన సమస్య, ఇబ్బందిని అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో స్పందించి వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు వృద్ధురాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరమ్మ కుటుంబ బీమాతో రూ.5 లక్షల ఆర్థిక భరోసా

-ఇందిరమ్మ కుటుంబ బీమాపై గ్రామస్థులకు అవగాహన

నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 23



ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని, బీమా పొందిన వ్యక్తి మరణిస్తే వారి నామినీకి రూ.5 లక్షల బీమా మొత్తం అందజేయనున్నట్లు వివరించారు. ఈ పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఇందళ్, ఉపసర్పంచ్ మల్లుగొండ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంపై అవగాహన పెంచుకొని బీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఘనంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

కల్వకుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ , తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్ , మాజీ సర్పంచ్ లలిత-జ్యోతయ వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు మాజీ వార్డు సభ్యులు, ఆర్ఎస్పి ఫౌండేషన్ సభ్యులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినె
GENERAL NEWS

పోతంగల్ లయన్స్ క్లబ్‌కు వీల్‌చైర్ అందజేత



పోతంగల్ తెలంగాణ పత్రిక, నవంబర్ 23:

పోతంగల్ లయన్స్ క్లబ్‌కు బోధన్ కంటి జనరల్ హాస్పిటల్ అధినేత లయన్స్ పోలవరపు బసవేశ్వర రావు ఆధ్వర్యంలో డిస్టిక్ 320డి గవర్నర్ నిజాంబాద్ విజయలక్ష్మి సహకారంతో వీల్‌చైర్ అందజేశారు. దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉపయోగపడేలా వీల్‌చైర్‌ను అందజేయడం అభినందనీయమని జోన్ చైర్మన్ సీతలే రమేష్ పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా అవసరమైన వారికి సహాయం అందించడం గొప్ప విషయమని జోన్ చైర్మన్ సీతలే రమేష్ తెలిపారు.లయన్స్ క్లబ్ సభ్యులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అవసరమైన వారికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ అధినేత జి ఏ టి కోఆర్డినేటర్ 320డి ,ఎండీ లైన్స్ బసవేశ్వర రావు రీజియన్ చైర్మన్ తన్నీరు సుబ్బారావు జోన్ చైర్మన్ సీతలే రమేష్ పోతంగల్ గ్రామ యువకులు ముఖేష్ మోహన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

పాపన్నపేట, నవంబర్ 23: (తెలంగాణ పత్రిక)





అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.మెదక్ నుంచి బొమ్మట్ పల్లి వైపు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా నార్సింగి గ్రామ శివారులో ఒక ఇసుక టిప్పర్ ను, మరో వైపు మండల పరిధి ఎన్కేపల్లి గ్రామ శివారులోని మంజీరా నది నుంచి అనుమతులు లేకుండా అచ్చన్నపల్లి వైపు వెళ్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను సైతం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మండలంలోని మంజీరా నది, చెరువులు, కుంటల నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

తూ తూ మంత్రంగా ప్రజావాణి

-28 శాఖలకు 11 శాఖల అధికారులు డుమ్మా
-ప్రజావాణికి కోరబడిన స్పందన
-ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా?



పాపన్నపేట, నవంబర్ 23: (తెలంగాణ పత్రిక)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఆశించిన స్థాయిలో స్పందన పొందడం లేదు. ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించినా అధికారులు త్వరగా స్పందించడం లేదని, రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో సమర్పించిన ఆర్జీలు త్వరితగతిన పరిష్కారం కాకపోవడంతో ఫిర్యాదులు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. సోమవారం పాపన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణికి అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. మొత్తం 28 శాఖలకు గాను 11 శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో ఆయా శాఖలకు ఆర్జీలు సమర్పించేందుకు వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. మండల కేంద్రంలోనే ప్రజావాణి నిర్వహిస్తున్నారనే విషయంపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది మెదక్ కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణికి వెళ్లి ఆర్జీలు సమర్పిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరిస్తే కార్యక్రమానికి స్పందన పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ప్రజావాణికి నిర్వాహణ తూ తూ మంత్రంగా మారుతోందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం.. డెంగ్యూ కేసులతో ప్రజల్లో ఆందోళన

-మురికి కాలువలు శుభ్రం చేయడంలో గ్రామపంచాయతీ సిబ్బంది అలసత్వం
-నెల రోజులుగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదంటున్న కాలనీవాసులు

నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 23





మండలంలో నెల రోజుల నుండి డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి, మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గత నెల రోజులుగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మురికి కాలువలను శుభ్రం చేయడం లేదని, పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందన లేదని వాపోతున్నారు. ఒకవైపు డెంగ్యూ కేసులు నమోదవుతుండగా, మరోవైపు మురికి కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు నిల్వ ఉండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వార్డు సభ్యుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

-గౌరవ వేతనం, ఆరోగ్య కార్డులు, రూ.10 లక్షల ప్రమాద పరిహారం కల్పించాలి
-వార్డు సభ్యుల ఫోరం డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట, నవంబర్ 23



గ్రామస్థాయిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సభ్యుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. వార్డు సభ్యులకు నెలవారీ గౌరవ వేతనం, ఆరోగ్య కార్డులు, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ ఫోరం బాధ్యులు నక్కా లక్ష్మీ, దారా రమేష్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులకు నెలవారీ గౌరవ వేతనం మంజూరు చేయాలని, గ్రామపంచాయతీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో వార్డు సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలపై వార్డు సభ్యుల పేర్లను తప్పనిసరిగా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించే వార్డు సభ్యుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని, వార్డు సభ్యులతో పాటు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ఆరోగ్య కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామసభలు, పంచాయతీ తీర్మానాలు, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో వార్డు సభ్యులకు పూర్తి భాగస్వామ్యం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వార్డు సభ్యులు కీలక వారధిగా పనిచేస్తున్నారని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఫోరం నాయకులు తెలిపారు. బాధ్యతలు నిర్వహిస్తున్న వార్డు సభ్యులకు తగిన గుర్తింపు, గౌరవం, భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొంటూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ వార్డు సభ్యుల ఫోరం ప్రతినిధులు సి.హెచ్. శ్రావణి, టి.భవాని, సతీష్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల పాలనలో హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

-ఎల్. రమణ విలేకరుల సమావేశంలో ధ్వజం

జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు . జగిత్యాలలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ప్రభుత్వ వైఖల్యాలు ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా విమర్శించారు. ఎల్‌నినో కరువుపై నిర్లక్ష్యం గత ఆరు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా దేశవ్యాప్తంగా తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ఎల్‌నినో వల్ల కరువు వచ్చే పరిస్థితి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దానికి తగ్గట్టుగా చర్యలు చేపట్టడం ముందస్తు ప్రణాళికలు తయారు చేయడం అవసరమైన వనరులను సమకూర్చుకోవడం వంటి వేటిపైనా ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. విద్యా నిరుద్యోగ హామీలు టెన్త్ ఇంటర్ డిగ్రీ పీజీ పాసైన విద్యార్థులకు ఇచ్చిన హామీలు గాలిలో కలిశాయని అన్నారు. నిరుద్యోగ భృతితో సహా ఏ హామీని కూడా అమలు చేయలేదని అప్పుల ఊబిలో కూరుకుపోతూ సంస్థల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. జగిత్యాల కలెక్టరేట్ వద్ద వందలాది మంది వీవర్స్ వినతిపత్రం ఇచ్చినా సమస్యను పరిష్కరించే మాట చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొను గోలు రైతుల ఆగ్రహం పండించిన పంటలకు కొను గోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. సన్న రకం వడ్లు కొంటే బోనస్ ఇస్తారనే భావనతో ఉన్న రైతులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహంతో ధాన్యం తగల బెట్టుకునే పరిస్థితి ఏర్పడిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కోరుకంటి రాము తోట హరీష్ దేవేందర్ నాయక్ పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు అయిల్నేని సాగర్ రావు వాళ్ళేం మల్లేశం పడిగేల గంగారెడ్డి దయ్యాల మల్లారెడ్డి చేటుపల్లి సుధాకర్ గంగిపెల్లి వేణుమాధవ్ గంగిపెల్లి శేఖర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి దక్కిన అరుదైన గౌరవం

-అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా మారపల్లి మల్లేష్ ఎన్నిక..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 23



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన వామపక్ష ఉద్యమ నాయకుడు మారపల్లి మల్లేష్ అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం (ూxూ=ూూ) జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడీలో ఇటీవల జరిగిన సంఘం ఎనిమిదవ జాతీయ మహాసభల్లో నూతన జాతీయ కౌన్సిల్‌ను ఎన్నుకోగా, తెలంగాణ రాష్ట్రం నుంచి మల్లేష్‌కు ప్రాతినిధ్యం లభించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లేష్ గత రెండున్నర దశాబ్దాలుగా వామపక్ష ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్‌లో భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంలో కీలకంగా పనిచేశారు. గిరిడీలో జరిగిన ఎనిమిదవ జాతీయ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా హాజరైన మల్లేష్, జాతీయ మహాసభల అనంతరం ఏర్పాటైన నూతన జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల వామపక్ష శ్రేణులు, ఆ సంఘం రాష్ట్ర నాయకులు గోల్కొండ కుమార్, గబ్బెట సతీష్, సంఘీ రాజు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఎన్నికతో జాతీయ స్థాయిలో వ్యవసాయ గ్రామీణ కార్మికుల సమస్యలపై తెలంగాణ గొంతుకకు మరింత ప్రాతినిధ్యం లభించనుంది. వ్యవసాయ గ్రామీణ కార్మికుల హక్కుల సాధన, కనీస వేతనాలు, ఉపాధి హామీ పథకం పరిరక్షణ, భూమి, జీవనోపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై జాతీయ స్థాయిలో జరిగే పోరాటాల్లో మల్లేష్ తన పాత్రను మరింత విస్తరించనున్నారు. పలువురు నాయకులు, అధికారులు అతనికి అభినందనలు తెలిపారు.

పోతంగల్ లో మృతురాలి కుమారుడికి ఆర్థిక సాయం అందజేత

-ఇందూరు ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్ ఆధ్వర్యంలో

పోతంగల్, తెలంగాణ పత్రిక, నవంబర్ 23:

పోతంగల్ మండల కేంద్రంలో మానవత్వంతో ముందుకొచ్చిన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోనేరు శశాంక్ మృతురాలు బుల్లోళ్ల మరుబాయి ఇటీవల మరణించడంతో ఆమె కుమారుడు బాల ప్రసాద్ కు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇందూర్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మార్కెల్లి ప్రకాష్ పటేల్ తో పాటు బీజేపీ నాయకులు కలసి అందజేశారు. తల్లిని కోల్పోయి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆయన ఈ ఆర్థిక సాయాన్ని



అందించారనీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ,... కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి కోనేరు శశాంక్ ఆయన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తున్నారని ప్రకాష్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ బిజెపి మండల కిషన్ మోర్చా అధ్యక్షులు ఓమన్న పటేల్ కోటగిరి రుద్రూర్ మండల అధ్యక్షులు వేముల నవీన్ ఆలపాటి హరికృష్ణ మండల సీనియర్ నాయకులు గంధపు హనుమాన్లు మోహన్ వార్డు మెంబర్స్ సంతోష్ పటేల్ బొంబాయి శంకర్ పత్తి సతీష్ కుమార్ బూత్ అధ్యక్షుడు ఏరోళ్ల శంకర్ బుల్లోళ్ల నాగయ్య లాలయ్యా సునాయ్ జ్ఞానేశ్వర్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో ఉన్న మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాల బాయ్స్ హాస్టల్ వార్డెన్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

-విద్యార్థులకూ మెనూ ప్రకారం భోజనం పెడుతలేరని విద్యార్థుల ఆందోళన

-జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకూ శాపం

-(A.I.S.B) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్

-నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రజావాణిలో ఈరోజు పిర్యాదు

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 23.

నిజామాబాద్ జిల్లా : కోటగిరి మండలం కేంద్రంలో ఉన్న మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాల బాయ్స్ హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఆకలి కేకలతో అలమటిస్తున్నరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల విద్యార్థుల కోసం కోట్లది రూపాయలు ఖర్చు పెడుతున్న విద్యార్థులు మాత్రం అర్ధాకలితో కడుపు నింపుకోవాల్సిన పరిస్థితులే కొన్ని ఇక్కడ దర్శనం ఇస్తుందని (A.I.S.B) అల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా కోటగిరిలో ఉన్న మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల బాయ్స్ హాస్టల్ విద్యార్థులు తమకు మెనూ ప్రకారం భోజనం పెడుతలేరని పప్పు లేని సాంబారులో నీళ్లు కలిపి ఉడికి ఉడకని అన్నంతో విద్యార్థులకు భోజనం



వాడిస్తునరని మరియు ఉదయం టిఫిన్ లో కూడ నీళ్లు కలిపిన చక్కీ పెడుతునరని మరియు వారానికి ఇచ్చే గ్రుడ్లు,స్నాక్స్,చికెన్ కూడ సక్రమంగా ఇస్తాలేరని ఆయన అన్నారు.వార్డెన్ ను ఇదేమిటి అని ప్రశ్నించే విద్యార్థులకు మి టీ.సి లు మికు ఇచ్చి మి ఇంటికి పంపిస్తామని బెదిరిస్తునరని కొందరు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని ఆయన అన్నారు...

నిజామాబాద్ జిల్లా మైనార్టీ రెసిడెన్సియల్ గురుకుల అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకూ శాపం

జిల్లా మైనార్టీ రెసిడెన్సియల్ అధికారులు ఉన్నపటికి ఆయా మండలలో ఉన్న మైనార్టీ రెసిడెన్సీ గురుకుల



DISTRICT LEVEL PRAJAVANI

Nizamabad District Prajavani Acknowledgment

బాయ్స్ & గర్ల్స్ పాఠశాలలో జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ మాత్రం కరువైనట్టుగా తెలుస్తుంది.కేవలం ఉన్నత అధికారుల పర్యటనలో ఫొటోలకు పోజులు ఇయ్యటం తప్ప చేసేది ఏమిలేదానరు.ఆయా మండలంలో ఉన్న మైనార్టీ రెసిడెన్సీ గురుకుల పాఠశాల బాయ్స్ & గర్ల్స్ పాఠశాలలో నిర్వహణ ఎలా జరుగుతుంది..? అసలు అక్కడ వసతులు ఎలా ఉన్నాయి..? భోజనంలో అసలు నాణ్యత ఉంటుందా ! లేదా..? అనే వివరాలు తెలుసుకోవాల్సిన జిల్లా అధికారులు నమమాత్రపు పర్యటనలు చేస్తూ చేతులు దులుకుంటున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తు నాయని ఆయన అన్నారు...కావున వెంటనే జిల్లా ఉన్నత అధికారులు & జిల్లా మైనార్టీ రెసిడెన్సీ గురుకుల పాఠశాల అధికారులు స్పందించి ఈ వార్డెన్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు...

టీబీ రహిత తెలంగాణ లక్ష్యంగా చంద్రాయన్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం



-ఎస్‌బీఐ జీవనం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ

తెలంగాణ పత్రిక చారకొండ, నవంబర్ 23:

తెలంగాణ రాష్ట్రాన్ని టీబీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎస్‌బీఐ జీవనం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చారకొండ మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్



వైద్యుల సమక్షంలో ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చంద్రాయన్‌పల్లి, గోకారం గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా క్షయ వ్యాధి (టీబీ) నిర్ధారణ పరీక్షలు చేపట్టగా, పరీక్షల్లో ఎవరికీ టీబీ లక్షణాలు గుర్తించ బడలేదు. అదేవిధంగా శిబిరానికి వచ్చిన వారికి బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య



సేవలు అందించడంతో పాటు, టీబీ వ్యాధిపై అవగాహన కల్పించడం, వ్యాధి నివారణకు ముందస్తు పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ జీవనం ప్రాజెక్ట్ డాక్టర్ కె. సాయి దేవి ప్రియ, పి. వీరేష్, చందు, నాయకులు వీరయ్య గౌడ్, బాలచంద్రి, శ్రీను, శంకర్, వెంకటయ్య, ఏఎన్ ఎం అలివేలు, ఆశా వర్కర్లు లోకమ్మ, బాలమణి, ఎండీ వలియా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణలో 95-95-95 లక్ష్యాల సాధనలో జిల్లా సిబ్బంది కృషి అభినందనీయం

- జిల్లా సిబ్బంది సమిష్టి కృషికి ప్రశంసలు తెలిపిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ కార్యక్రమంలో భాగంగా 95-95-95 లక్ష్యాల సాధనలో జగిత్యాల జిల్లా సాధించిన విజయానికి గుర్తింపుగా తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ డైరెక్టర్ ప్రశంసించిన జ్ఞాపికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. సుజాత ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రాజేందర్ డాక్టర్ నరేంద్ర కార్యాలయ సిబ్బంది సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా 95-95-95 లక్ష్యాల ప్రాధాన్యతను అధికారులు కలెక్టర్ కు వివరించారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ హెచ్ఐవి స్థితి గురించి తెలిసి ఉండాలి. హెచ్ఐవి స్థితి తెలిసిన వారిలో 95 శాతం మంది యాంటీ రెట్రోవైరల్ చికిత్స పొందుతూ ఉండాలి. చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందికి వైరల్ లోడ్ నియంత్రణలో ఉండాలి. ఈ మూడు లక్ష్యాలను సాధించడం ద్వారా హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టడంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ లక్ష్యాల సాధనలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది చేసిన కృషిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ సురక్షిత స్థాయిని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. జిల్లా సిబ్బంది సమిష్టి కృషితో సాధించిన ఈ విజయాన్ని కలెక్టర్ అభినందించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ వైద్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కొండగట్టు అంజన్నను దర్శించుకున్న భారతీయ హిందూ పరిషత్ తెలంగాణ బృందం



మల్యాల, నవంబర్ 22,(తెలంగాణ పత్రిక):

భారతీయ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర బృందం జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించింది. 60 ఏళ్ల తర్వాత స్వామివారి నిజరూప దర్శనం లభించడం భక్తులకు అదృష్టమని నాయకులు పేర్కొన్నారు. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి కోల శివ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కుసుమ రాజు, రాష్ట్ర ఇన్‌చార్జి మురళీకృష్ణ, జిల్లా మాతృశక్తి అధ్యక్షురాలు కళావతి, జిల్లా అధ్యక్షులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా పథకం పేదలకు వరం

-ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

-ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



నంగునూరు, నవంబరు 23(తెలంగాణ పత్రిక):

పేద కుటుంబాలకు భరోసానిచ్చే ఇందిరమ్మ బీమా పథకం వరం లాంటిదని నంగునూరు మండల మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముండ్రాయి, రాజగోపాల్‌పేట గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ బీమా పథకం క్యాంపు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద కుటుంబాలకు అండగా నిలిచే గొప్ప పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాన్ని రూపొందించిన ప్రజాపాలన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నంగునూరు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట సర్పంచ్ చేర్యాల వాణి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, కనకరాజు, అజాజ్, సత్యనారాయణ, కల్లటి సంజీవ్, యాదగిరి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంటికి కన్నెం వేసిన దొంగలు

-ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరణ

-11 తులాల బంగారం 82 తులాల వెండి లక్ష రూపాయలు నగదు చోరీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మారవేణి పరశురాములు, వయస్సు 51 సంవత్సరాలు, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తేదీ 22-11-2026న మధ్యాహ్నం 01:00 గంటలకు తన భార్య, పెద్ద కుమారుడితో కలిసి వేములవాడలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి తేదీ 23-11-2026న ఉదయం 06:00 గంటలకు ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటంతో పాటు ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి వెంటనే ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా, బీరువా తాళం కూడా పగులగొట్టి, అందులో భద్రపరిచిన సుమారు 11 తులాల బంగారు ఆభరణాలు, 82 తులాల వెండి ఆభరణాలు నగదు 1,00,000 రూపాయలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించాడు ఈ ఘటనపై బాధితుడు 23-11-2026న గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు

పోలీసు వారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ...

ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదును ఇంట్లో ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు

ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్రకు తరలిన బీజేపీ నాయకులు

- బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహణ -ముఖ్య అతిథిగా నితిన్ నబీన్



ఆత్మకూరు, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):



ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు మద్దతుగా బీజేపీ ఆత్మకూరు మండల నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై ప్రజలకు వాస్తవాలను వివరించే లక్ష్యంతో చేపట్టిన ఈ పాదయాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చౌళ్లపల్లి సర్పంచ్ మోరె రాజేశ్వర్ రావు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉండాలి

-జాతీయ మాలల ఐక్యవేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ తేది 21-11-2026 వ రోజున కోనరావుపేట, మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన మన మాలబిడ్డా తిక్కల నవీన్ పై గ్రామ సభలో బతుకమ్మ, దసరా, పండుగల సందర్భంగా ఖర్చుపెట్టిన లెక్కలను అడుగుతుంటే సర్పంచ్ భర్త షేక్ ఫిరోజ్ పాషా సర్పంచి నే లెక్కలు అడుగుతావా అని గ్రామ సభలోనే సెక్రటరీ, వార్డు సభ్యుల సమక్షంలో ఆకారణంగా దాడి చేయడం జరిగినది. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బడుగు బలహీన వర్గాల పక్షాన ప్రభుత్వం అండగా ఉండాలని ఉపసర్పంచ్ తిక్కల నవీన్ కు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ గ్రామ సభలో జరిగిన దాడిని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ విచారణ చేపట్టాలని దోసల చంద్రం కోరారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

-కౌన్సిలర్ దుమాల రాజకుమార్



జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని 16వ వార్డులో కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 16వ వార్డులో ఇప్పటి వరకు 50 కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ బీమా చేయించడం జరిగిందని వీటి ద్వారా దాదాపు రూ.2 కోట్ల 50 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి కోడిపల్లి మోహన్ వర్క్ ఇన్స్పెక్టర్ రంజిత్ సల్మాన్ తిరుమల్ షార్ ఘని వార్డు ప్రజలు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 23

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సోమవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, నిర్వహణ రికార్డులను, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పట్ల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు పోలీసింగ్ వెబ్ అప్లికేష న్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, మాదకద్ర వ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు భద్రతపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్య తనిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

పోలీస్ అంటే భయం కాదు భరోసాఅని నిరూపిస్తున్న ఎస్సై

కామారెడ్డి ,నవంబర్ 23,

(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని ఆ పోలీస్ స్టేషన్. కాకి దుస్తులు వేసుకుంటేనే కఠినంగా ఉండాలని రూల్ ఎక్కడా లేదని. ఆ కాకి వెనుక కూడా మానవత్వం. సేవాగుణం ఉంటాయని నిరూపిస్తున్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎస్సై రాజు పోలీస్ శాఖలో ఉన్న విధులను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసే గుణంతో మండల ప్రజలు అభిమానాన్ని చురగొంటున్నారు. పోలీస్ శాఖలో అప్పగించిన ప్రతి వీధిని తూచతప్పకుండా నిర్వహించడంలో ఎస్సై రాజు ముందుంటారు. మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణ. నేర నియంత్రణ. అక్రమ కార్యకలాపాల అరికట్టడం. రాత్రి గస్తీ నిర్వహణ వంటి విధులన్నిటిని అత్యంత అప్రమత్తంగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు స్టేషన్ కే పరిమితం కాకుండా ఫీల్డ్ లో ఉంటూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు పోలీస్ ఉద్యోగం అంటే కేవలం కేసులు పెట్టడమే కాదు ప్రజలకు సేవ చేయడం అనే సిద్ధాంతాన్ని ఆయన నమ్ముతారు అందుకే స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితుడిని తన కుటుంబ సభ్యులు ఆదరిస్తారు వృద్ధులు. మహిళలు. పేదలు సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో వింటూ.వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తారు. ఆయనలోని ఈ సేవ గుణమే మండల ప్రజలను ఆకట్టుకుంటుంది నేరస్తుల పట్ల ఆ సాంఘిక శక్తుల పట్ల ఎక్కడ రాజీ పడకుండా కఠినంగా వ్యవహరిస్తారు. అదే సమయంలో అమాయకులు. బాధితుల పట్ల మృదువుగా. మానవత్వంతో వ్యవహరిస్తారు. ఈ సమతుల్య పోలీస్ సింగ్ వల్లనే ఎల్లారెడ్డి మండలంలోని నేరాల గణనీయంగా తగ్గాయని ప్రజలు చెబుతున్నారు. మండలంలోని యువత మత్తుపదార్థాలు. గంజాయి. పేకాట వంటి చెడు వ్యసనాల బారిన పడకుండా ఆయన ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలు. కళాశాలలల్లో అవగ్రహణ సదస్సులు పెట్టి యువతను చైతన్యవంతులను చేస్తున్నారు. యువతకు ఆయన ఒక మార్గదర్శగా. ఒక అన్నగా మారారు. ఆయన నిజాయితీ నిబద్ధత. సేవా గుణాన్ని చూసి జిల్లా ఉన్నతాధికారులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల నుండి వస్తున్న అభిమానం అధికారుల నుండి వస్తున్న ప్రశంసలు ఆయనను మరింత బాధ్యతగా పనిచేసేలా చేస్తున్నాయి. ఇలాంటి ఆఫీసర్లు ఉంటే పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని మండల ప్రజలు కొనియాడుతున్నారుఇలా విధులను సక్రమంగా నిర్వహిస్తూ. ప్రజాసేవ గుణంతో ముందుకు సాగుతున్న ఎల్లారెడ్డి ఎస్సై రాజు మరిన్ని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఎల్లారెడ్డి మండల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

విద్యార్థుల్లో సేవాభావం, మానవతా విలువల పెంపునకు రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో ప్రత్యేక కార్యాచర విద్యార్థుల్లో మానవతా విలువలు, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా భారతీయ రెడ్ క్రాస్ సంస్థ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 14 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. విద్యార్థులను చిన్న వయసు నుంచే సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తూ, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలల్లో పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని నిర్ణయించారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చైర్మన్‌గా ప్రత్యేక కమిటీ ఏర్పాటు

ఈ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు ఆశిష్ సంగ్వాన్ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా చైర్మన్ డాక్టర్ సంజీవ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాఖ నిర్వహణ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి సభ్యులుగా, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. విద్యాసంస్థల సమన్వయంతో విస్తృత సభ్యత్వ నమోదు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మార్గదర్శకత్వంలో జిల్లా విద్యాశాఖ, పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, జాతీయ సేవా పథకం, జాతీయ విద్యార్థి దళం, స్కౌట్స్ అండ్ గైడ్స్, యువజన సంఘాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నారు. ప్రతి విద్యాసంస్థ నుంచి విద్యార్థులను జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సేవా సభ్యులుగా చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించేందుకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పోస్టర్ల తయారీ తదితర పోటీలను నిర్వహించనున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు.

అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన విద్యాసంస్థలకు బహుమతులు

జిల్లా స్థాయిలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేయడంతో పాటు ఉత్తమ సేవా కార్యక్రమాలు, వినూత్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పాఠశాలలు, కళాశాలలను గుర్తించి ప్రత్యేక బహుమతులు, ప్రశంసాపత్రాలతో ప్రోత్సహించనున్నారు. విద్యాసంస్థల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తూ సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని మరింత విస్తరించనున్నారు. ఈ కార్యక్రమంపై రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా చైర్మన్ డాక్టర్ సంజీవ్ రెడ్డి, రాష్ట్ర నిర్వహణ కమిటీ, ఆర్థిక కమిటీ సభ్యులు డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి సభ్యత్వ నమోదు లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నారు. జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సభ్యత్వం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవా దృక్పథం, సహకార భావన, సానుభూతి, మానవతా విలువలు పెంపొందుతాయని రెడ్ క్రాస్ జిల్లా నాయకత్వం పేర్కొంది. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలోనూ ముందుండాలని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే మానవతా దృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు ఈ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించి విద్యార్థులను పెద్ద సంఖ్యలో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సేవా సభ్యులుగా చేర్పించాలని రెడ్ క్రాస్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. సేవే లక్ష్యం మానవత్వమే మార్గం యువతే మార్పుకు బాటసారులు అనే స్ఫూర్తితో కామారెడ్డి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో సేవా కార్యక్రమాలు





(తెలంగాణ పత్రిక)23/11/26జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం.. విద్యార్థినుల కోసం లైబ్రరీ బీరువా అందజేత పద్మ వెంకటేశ్వర్లు మాజీ జడ్పీటీసీ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మాజీ ఐపీఎస్ అధికారి, అడిషనల్ డీజీపీ, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా పద్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం అందించారు. అదేవిధంగా విద్యార్థినులు తమ పుస్తకాలను భద్రపరుచుకునేందుకు ఉపయోగపడే లైబ్రరీ బీరువాను పాఠశాలకు అందజేశారు. విద్యార్థినుల విద్యాభివృద్ధికి తోడ్పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. విద్య, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిడిఎస్ గంజిపేట రాజు,అంగడి బసవరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఆకుపోగు రాజు,వెంకటేష్, మన్యం, ప్రవీణ్ కుమార్, నితిన్ రాజ్, శివ, మహేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్

(తెలంగాణ పత్రిక)23/11/26జోగులాంబ
గద్వాల్ జిల్లా ప్రతినిధి





మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో జరిగిన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా! ఆంజనేయ గౌడ్ హాజరయ్యారు. మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాటికుంట వీరేష్ గౌడ్ జై నడిగడ్డ యువత మండల కన్వీనర్ మధు గౌడ్ ల మాతృ మూర్తి మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె దశ దినకర్మ సోమవారం తాటికుంట గ్రామంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి డాక్టర్. ఆంజనేయ గౌడ్ హాజరైకుటుంబ సభ్యులు పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, అంగడి బసవరాజ్, జనార్దన్ రెడ్డి, శేఖర్ నాయుడు, నాగర్ దొడ్డి సర్పంచ్ సత్తన్న, జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్ కురువ భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ ముదిరాజ్, పవన్ కుమార్ సాగర్, అడ్వకేట్ వెంకటేష్, సురేష్ గౌడ్, తిరుమలేష్ నాయుడు, వీరేష్, గట్టన్నా, తుమ్మలపల్లి రామకృష్ణగౌడ్, ఆంజనేయులు, బి.ఆర్ .ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య, గోకర్ నాయుడు, పరశురాముడు, అంజి తదితరులు పాల్గొన్నారు

ఎయిడ్స్ నియంత్రణలో కామారెడ్డి జిల్లాకు సురక్షిత్ గుర్తింపు రావడం అభినందనీయం

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, నవంబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



హెచ్ఐవీ నియంత్రణలో 95-95-95 లక్ష్యాల సాధన దిశగా కామారెడ్డిజిల్లా విశేష పురోగతి హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్ధారణ, నియంత్రణ, నివారణ కార్యక్రమాల అమలులో కామారెడ్డి జిల్లా విశేష ప్రగతి సాధించి సురక్షిత్ కేటగిరీలో గుర్తింపు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధన దిశగా కామారెడ్డి జిల్లా గణనీయమైన పురోగతి సాధించిన నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, సీఎస్టీ అదనపు డైరెక్టర్ ఫణిరేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తదితర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో (ఐడీఓసీ) జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్ వై.వి. గిరిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సురక్షిత్ కేటగిరీకి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, ఐసీటీసీ, ఏఆర్టీ, సీఎస్‌సీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత సిబ్బంది సమిష్టి కృషి, సమన్వయంతో సాధ్యమైందని తెలిపారు. ఈ విజయంతో సంతృప్తి చెందకుండా ఇదే స్ఫూర్తితో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలను విస్తృతంగా చేయాలని, నివారణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సకాలంలో చికిత్స అందించడంతో పాటు నిరంతర వైద్య సేవలు, అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందిస్తూ, వ్యాధి నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి, అదనపు డైరెక్టర్ ఫణిరేఖ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, ఏఆర్టీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డీపీఎం సుధాకర్, సీఎస్‌టీ నోడల్ అధికారి డాక్టర్ శరత్, సీపీఓ మోహిజ్, వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ప్రతినిధి గార్ధస్ సుధాకర్, టీఐ ఎన్‌జీఓ ప్రతినిధి నవీన్, సీఎస్‌సీ కోఆర్డినేటర్ అఖిల్ తదితరులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి మొత్తం 81 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, (సీఈఓ) చందర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఫిర్యాదులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

హలో మాదిగ చలో ఖమ్మం

-మాదిగ దండోరా జిల్లా సదస్సును జయప్రదం చేయండి - డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

మాదిగ కుల హక్కుల పరిరక్షణ కొరకు, రాజ్యాంగ పటిష్ట అమలకై డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం తెలంగాణ చైర్మన్ పివి శ్రీనివాస్ వస్తున్నారని, సదస్సు ఏజెండా వివరాలు వివరించారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత పౌరుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారుచేసిన భారత రాజ్యాంగాన్ని నేటి పాలకులు పరిపూర్ణంగా అమలు చేయడం లేదని అన్నారు. దళిత బహుజనుల ఉద్ధరణకోసం ప్రవేశపెట్టిన చట్టాలను నీరుకారుస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. దళిత, బహుజనుల ప్రయోజనాల కోసం నిరంతరం పాటుపడుతామని అన్నారు రాజ్యాంగంలోని విధివిధానాలను నిత్యం గ్రామ సభల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు..ఏబిసిడి వర్గీకరణలో మాదిగలకు వచ్చిన 9 శాతం వాటా ప్రకారం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో దళిత బహుజనులకు రావలసిన న్యాయమైన హక్కులపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ ఏడాది చివరలో డిసెంబర్ 29న మాదిగల జాంబవ చరిత్రను వేలాదిమంది మాదిగల సమక్షంలో, ముఖ్యఅతిథి మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు మనమడి ఆధ్వర్యంలో వివరిస్తామని తెలిపారు.

ముచ్చర్లలో రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం రెండు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో వ్యవసాయ బోర్లకు ఎదురవుతున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించే లక్ష్యంతో, రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు రెండు 100 కెవిఎ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను (డిటిఆర్ఎస్) సోమవారం రోజున ప్రారంభించారు దీంతో రైతులకు విద్యుత్ సమస్యలు తగ్గి, వ్యవసాయానికి మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది దీనితో గ్రామంలోని రైతులు హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో ఎస్ఈ శ్రీనివాస్, డిఈ అంజయ్య ఏడిఈ రమేష్ ఏఈ ఆనంద్, సెస్ డైరెక్టర్ నారాయణరావు గ్రామ ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

దోమకొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యకు డిమాండ్

-ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు



కామారెడ్డి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి దుబ్బాక శంకర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో కూరలో కప్ప పడి అనేకమంది విద్యార్థులకు వాంతులు విరోచనాలు కావడం జరిగిందని ఇట్టి విషయంపై పాఠశాల ప్రిన్సిపల్ చైతన్య వైస్ ప్రిన్సిపాల్ మీనాక్షిని అడుగుతే ఇది వాస్తవమని అన్నారని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నటువంటి పాఠశాల ప్రిన్సిపల్ చైతన్య వైస్ ప్రిన్సిపల్ మీనాక్షి పైన చర్యలు తీసుకొని దోమకొండ పాఠశాల నుండి వేరే పాఠశాలకు మార్చాలని జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో పిర్యాదు చేయడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ లింగం కమిటీ సభ్యులు లలిత,చంద్రశేఖర్, కర్ణ శ్రీకాంత్, సుధా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సిక్కు గురువు గురునాన క్ జయంతి

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి, నవంబర్ 23(తెలం గాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సమాజానికి స్ఫూర్తిదాయకమై న బోధనలు అందిం చిన గురు నానక్ జయంతి.గురునానక్ ప్రకాశ్ ఉత్సవ్గా, గురుపురబ్ గా పిలవబడే గురునానక్ జయంతిని ప్రపంచవ్యాప్తంగా సిక్కులు భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. సిక్కు మత స్థాపకు డైన గురునా నక్ దేవ్ 1469లో కార్తీక పౌర్ణమి రోజునజన్మించా రు. సిక్కు మతంలోని పదిమం ది గురువులలో గురునానక్ దే వ్ మొదటివారు.ఈ పర్వదినా న్నిపురస్కరించుకొనిగురుద్వా రాలలోతెల్లవారుజా మున అమృత వేళలో ప్రార్థనలు,జ నలు, కీర్తనలు నిర్వహి స్తారు. అనంతరంప్రత్యేక ప్రార్థనలు లంగర్ ,ఉచిత సామూహిక భోజనం ఏర్పాటు చేస్తారు. కుల, మత,వర్గ,లింగ భేదాలు లేకుండా అందరికీ సమానంగా ఆహారం అందించడం ద్వారా సేవాభావం,సమాన త్వాన్ని చాటుతారు.గురునాన క్ దేవ్ బోధనలు మానవాళికి మార్గద ర్శకాలు. హి ందువులు, ముస్లిం లు అనే భేదాలులేకుండామాన వులంతా ఒక్కటేనని, భగవం తుడు ఒక్కడేనని ఆయన సం దేశమిచ్చారు. కష్టపడి పనిచే యాలని, న్యాయబద్ధంగా సం పాదించాలని,సంపా దించిన దానిలో కొంత భాగాన్ని ఇతరు లకుసహాయంచేయ డానికివిని యోగించాలని బోధించారు. అహంకారా న్నివిడిచిపెట్టివినయం, ప్రేమ, సేవాభా వంతో జీవిం చాలని, స్త్రీ పురు షులు సమానమని, ప్రతి ఒక్క రినీ గౌరవించాలనిఆయనఉద్బోధిం చారు. మనలోని దుర్గుణా లను తొలగించుకొని ఐకమ త్యం,సోదరభా వం,సమానత్వం, ఆధ్యాత్మికచింత నతో జీవించాలని సూచించా రు. నేటి సమాజంలో మత సామరస్య ం, మానవత్వం,శాంతి, సోదరభా వం ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో గురునానక్ దేవ్ బోధన లు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ఆదర్శప్రాయమైన సందేశాలుగురునానక్ బోధనలుగురునానక్ గారు దేవుడు ఒక్కడే అని బోధించా రు. ప్రతి ఒక్కరూ భగవంతుని నామాన్నిస్మరించాలని,నిజాయి తీగా కష్టపడి పనిచేయా లని, సంపాదించిన దానిని ఇతరులతోపంచుకోవాలని చెప్పారు. కులమత భేదా



లు లేకుండా అందరినీ సమా నం గా చూడాలని, ప్రేమ,దయ, సేవాభావంతో జీవించాలని బోధించారు.మూఢనమ్మకాలుఆడంబరాలకు దూరంగా ఉం డాలని, సత్యం, ధర్మం,మానవ త్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉపదేశించారు. అందరూఐక్య మత్యంతో, సోదరభావం తో జీవించడమే ఆయన ప్రధాన సందేశం.

ఈనెల 30 వరకు ఈఎస్ఐ హాస్పిటల్ పునఃప్రారంభం చేయకుంటే ఆందోళన చేపడతాం

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి.

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-



కార్మికులకు ఉపయోగపడేటువంటి ఈఎస్ఐ హాస్పి టల్ బిల్డింగ్ కు అద్దె చెల్లించలేదని పన్నెండు నెలల కిరాయి రావాలని ఎన్నిసార్లు అడిగినా కూడా ఇవ్వట్లేదని ఆ బిల్డింగ్ యజమాని తాళం వేయటం అనేది జరిగిందని సమస్యల పరిష్కరించకుంటే 30వ తేదీన ఆందోళన చేపడతామని సిపిఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హెచ్చ రించారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయ ంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు నెలల కరెంటు బిల్లు పన్నెండు నెలల బిల్డింగ్ కిరాయి బకాయి ఉండటం వల్ల భరించలేనని యజమాని తాలం వేయటం జరిగిం దన్నారు. ఇప్పుడు వారం రోజుల నుండి హాస్పిటల్ మూత పడటం వల్ల కార్మికులు ఈఎస్ఐ హాస్పిటల్ కి వచ్చి వైద్యం తీసుకునేటువంటి పరిస్థితి లేక ప్రైవేట్ హాస్పిటల్లో డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వస్తోందని అన్నారు. ఇది చాలా అన్యాయ మైన విషయమని కార్మికులు ఈఎస్ఐ హాస్పిటల్ అంటే వాళ్ళ డబ్బే. కార్మికుల డబ్బే ప్రభుత్వాల దగ్గర ఉందన్నారు. తాను కూడా అనేకసార్లు చెప్పా నని బిల్డింగ్ రెంట్ మీరు ఎందుకు ఇవ్వటం లేదని బిల్డింగ్ ఓనర్ ఇబ్బంది పడుతున్నాడన్నారు. తాళం వేస్తామని చెప్పిన కూడా అది ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. గవర్నమెంట్ ఆ డిపార్ట్మెంట్ వాళ్ళు ఒక ఆర్డర్ ఇచ్చారని, జనవరి నుంచి ప్రైవేట్ బిల్డింగ్ కాకుండా గవర్నమెంట్ బిల్డింగ్ లో హాస్పి టల్ పెట్టుకోండని గవర్నమెంట్ బిల్డింగ్ చూపిం చమని కూడా కలెక్టర్ వాళ్లకి చెప్పినట్టు తెలిసిం దన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం గవర్నమెంట్ బిల్డింగ్ చూపించలేదు కనుక చూపించవలసిన బాధ్యత, కలెక్టర్ ది లేకపోతే అధికారులదని తెలిపారు. ఎంతో తిప్పలు పడి 2013 అక్టోబర్ లో ఈఎస్ఐ హాస్పిటల్ మిర్యాలగూడ కు కావాలని వేలాది మంది కార్మికులు వాళ్ళు వివిధ పరిశ్రమల్లో పనిచేసే వాళ్ళు పెద్ద సంఖ్యలో మిర్యాలగూడ ప్రాంతంలో ఉన్నారు కనుక హాస్పిటల్ పోట్లాడి తాను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు 2013 అక్టోబర్ లో దీన్ని మంజూరు చేయించడం అనేది జరిగిందన్నారు. అప్పటి నుండి కూడా ప్రైవేట్ బిల్డింగ్ లోనే నడుస్తా ఉందని వివరించారు. అయితే ప్రైవేట్ బిల్డింగ్ రెంట్ అన్నా ఇవ్వాలి రెగ్యులర్గా. లేకపోతే గవర్నమెంట్ బిల్డింగ్ అన్నా చూపించాలని సూచించారు. ఇది చూపించకుండా మీకు రెంట్ ఇవ్వకుండా ఇట్లా ఉంటే ఇది కార్మికులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా వెంటనే బకాయి ఉన్నటువంటి బిల్డింగ్ బిల్స్ అనేవి ఇవ్వాలని, లేద గవర్నమెంట్ బిల్డింగ్ చూపించాల న్నారు. ఇబ్బంది లేకుండా చూడాలని ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో ఏదో ఫస్ట్ ఫ్లోర్ లో ఇస్తానన్నారని, ఖాళీ ఉందని. లేకపోతే అక్కడ కమ్యూనిటీ హాల్ ఉంది ఒకటి ఖాళీగా. అదైనా ఇస్తామని ఎన్ఎస్పీ క్యాంప్ ఏరియా గాని ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో గాని ఈ సెంటర్లో ఉండేటువంటి కమ్యూనిటీ హాల్ ఏదన్నా ఉంటే అది మంజూరు చేసి వెంటనే అది ఓపెన్ అయ్యేటట్టు చూడాలని తెలిపారు. ముప్పైయ వ తారీఖులోపు దాన్ని ఓపెన్ చేసి కార్మికులకు తక్షణం నడపకపోతే 30నుంచి అక్కడ నిరవధిక నిరాహార దీక్ష ఈఎస్ఐ హాస్పిటల్ ముందు చేయ టం అనేది జరుగుతుందని కార్మికులు తాము అందరం కూర్చొని అక్కడ పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు . ఇప్పటికీ చాలాసార్లు చెప్పినా పట్టించుకోలేదు కాబట్టి ఇది వేలాది మంది కార్మికులకు ఉపయోగపడేటువంటి దని ప్రభు త్వం, డిపార్ట్మెంట్ ఈఎస్ఐ డిపార్ట్మెంట్, కలెక్టర్ తక్షణమే బకాయిలు ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్ట ణం కార్యదర్శులు మల్లు గౌతమ్ రెడ్డి, బావండ్ల పాండు, సిఐటి యు నాయకులు రామ చంద్రు, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నలుగురు ప్రొబేషనరీ డీఎస్పీల కేటాయింపు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 23

తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా నలుగురు ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు మామిళ్ళ ఓంకార్ యాదవ్, సాయికుమార్ కన్నెకంటి, వినోద్ కుమార్ ఎట్టం, ఎం. సింధూజ నలుగురు ప్రొబేషనరీ డీఎస్పీలు సోమవారం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ పరిధిలో నిర్దేశిత శిక్షణ కార్యక్రమం ప్రకారం జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు. ఈ శిక్షణలో భాగంగా పోలీస్ శాఖ పనితీరు, క్షేత్రస్థాయి విధులు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పోలీస్ స్టేషన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అనుభవాన్ని పొందనున్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా ఆకుల కల్పన



కామారెడ్డి ,నవంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గాంధారి మండల కేంద్రానికి చెందిన ఆకుల కల్పన నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గాంధీభవన్ లో నియామక పత్రాన్ని సోమవారం అందచేశారు. పార్టీ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు. తన పై ఎంతో నమ్మకం ఉంచి కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించినందుకు కాంగ్రెస్ శ్రేణులకు ఆకుల కల్పన ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. సభ్యత్వం నమోదుతో పాటు పార్టీ కార్యక్రమా లను ప్రజల్లోనికి తీసుకెళ్తానన్నారు. తనను కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లాకు చెందిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ భవన్ లో ఆకుల కల్పనకు రాష్ట్ర అధ్యక్షారాలిచే నియామక పత్రం అందచేసిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, ఎల్లారెడ్డి నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అరుణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గాంధారి మాజీ ఎంపిపి ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన హమీద్



-కొలువుదీరిన గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హమీద్ వైస్ చైర్మన్ భాస్కర్ తో పాటు పాలకవర్గం సోమవారం రోజున అట్టహాసంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొదట సర్వమత ప్రార్థనలు ముగించుకున్న అనంతరం మొదటి సంతకం చేసి పాలకవర్గం ప్రమాణ స్వీకరం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాలకవర్గానికి ఆశీర్వదించడానికి సిరిసిల్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అగ్ర నాయకులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ కొండెం రాజిరెడ్డి ముస్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరుట్ల మహేష్ రెడ్డి గంభీరావుపేట సింగల్ విండో చైర్మన్ వేషాల వెంకటి బొప్పాపూర్ మార్కెట్



కమిటీ చైర్మన్ సదానందం వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి దంపతులు ఎల్లారెడ్డిపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నారాయణపూర్ గ్రామ సర్పంచ్ దొమ్మాట నరసయ్య ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగల రాజు సుడిద రాజేందర్ గజ్జల రాజు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లె బాల్రెడ్డి లక్ష్మారెడ్డి ప్రవీణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ గౌస్ పర్స హనుమాన్లు కోమటిశెట్టి తిరుపతి ముచ్చిడి బాల్రెడ్డి గుండెలు శ్రీనివాస్ బండారు సాయి గంగి స్వామి ఎలుక రాజు అక్క పెల్లి రాజనర్సింహారెడ్డి స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి పాలకవర్గం స్థానిక ఎమ్మార్వో మారుతి రెడ్డి స్థానిక ఎంపీడీవో రాజేందర్ ఓరుగంటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

నిధుల దుర్వినియోగం పై విచారణ జరిపించండి

-పంచాయతీ కార్యదర్శి రామడుగు సంతోష్ రావు పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)



జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండల కేంద్రంతో పాటు సారంగాపూర్ మండలంలోని సంబంధిత గ్రామ పంచాయతీలలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన రామడుగు సంతోష్ రావు హయాంలో ప్రభుత్వ నిధుల వినియోగం అభివృద్ధి పనుల నిర్వహణ నిర్మాణ పనులు పారిశుద్ధ్య పనులు తదితర అంశాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ మేడిపల్లి కి చెందిన మెట్టు ప్రకాష్ జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పంచాయతీ నిధుల వినియోగం అభివృద్ధి పనుల నాణ్యత పనుల నిర్మాణ అంచనాలు ఖర్చుల వివరాలు బిల్లులు ఇతర ఆర్థిక లావాదేవీలపై సమగ్రంగా పరిశీలన జరపాలని ఫిర్యాదు లో కోరారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వాస్తవంగా పూర్తయ్యాయా? పనులకు కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించారా? అవకతవకలు జరిగాయా? ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి నష్టం వాటిల్లిందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పనులకు సంబంధించిన బిల్లులు వోచర్లు చెక్కులు చెల్లింపు రసీదులు పంచాయతీ రికార్డులు బ్యాంకు లావాదేవీలను అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డుల్లో ఉన్న వివరాలకు క్షేత్రస్థాయి పరిస్థితులకు మధ్య వ్యత్యాసాలున్నాయా అనే అంశాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండ చూడాలని విచారణలో అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు మెట్టు ప్రకాష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.

అదనపు కలెక్టర్, డి సి ఓలను మర్యాదపూర్వకంగా కలిసిన అలంపూర్ నియోజకవర్గ నూతన పి ఎస్ సి ఎస్ చైర్మన్లు





(తెలంగాణ పత్రిక)23/11/26జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

ఈరోజు గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అలంపూర్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం ద్వారా నూతనంగా ఎన్నికైన (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల) చైర్మన్లు జిల్లా అదనపు కలెక్టర్ గారిని మరియు డి సి ఓ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ మర్యాదపూర్వక భేటీలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి ఎస్ సి ఎస్ చైర్మన్లు రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా, సహకార సంఘం అభివృద్ధికి నూతన చైర్మన్లు కృషి చేయాలని ఆకాంక్షించారు.

దశదిన కర్మకు హాజరైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్





(తెలంగాణ పత్రిక)23/11/26జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో జరిగిన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా! ఆంజనేయ గౌడ్ హాజరయ్యారు. మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాటికుంట వీరేష్ గౌడ్ జై నడిగడ్డ యువత మండల కన్వీనర్ మధు గౌడ్ ల మాతృమూర్తి మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె దశ దినకర్మ సోమవారం తాటికుంట గ్రామంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి డాక్టర్. ఆంజనేయ గౌడ్ హాజరైకుటుంబ సభ్యులు పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, అంగడి బసవరాజ్, జనార్దన్ రెడ్డి, శేఖర్ నాయుడు, నాగర్ దొడ్డి సర్పంచ్ సత్తన్న, జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్ కురువ భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ ముదిరాజ్, పవన్ కుమార్ సాగర్, అడ్వకేట్ వెంకటేష్, సురేష్ గౌడ్, తిరుమలేష్ నాయుడు, వీరేష్, గట్టన్నా, తుమ్మలపల్లి రామకృష్ణగౌడ్, ఆంజనేయులు,బి.ఆర్.ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, గోకర్ నాయుడు, పరశురాముడు, అంజి తదితరులు పాల్గొన్నారు

ఐజ పట్టణం లో నిర్మించిన 30 పడకల హాస్పిటల్ లో వైద్య సేవలు అందించాలి



(తెలంగాణ పత్రిక)23/11/26జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

లక్షల రూపాయల ప్రజాదనాన్ని వెచ్చించి నిర్మించిన హాస్పటల్ ను నిరూపయోగంగా ఉంచడం సమంజసం కాదు, ఈ విషయం పై అధికారులు, ప్రజా ప్రతినిధులు సిగ్గు పడాలి ఎమ్మార్పీఎస్ ఐజ రాజు మాదిగ డిమాండ్ జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో గత ప్రభుత్వఅయం లో లక్షల రూపాయలు ప్రజాదనాన్ని వెచ్చించి 30 పడకల హాస్పిటల్ నిర్మించారు అట్టి హాస్పిటల్ నిర్మించి చాలా కాలం గా నిరూప యోగంగా వదిలి వెయ్యడం తో..అట్టి భవనం దెబ్బతినడం తో పాటు, అసంఫిక కార్యక్రమాల కు అడ్డాగా మారిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు కాబట్టి త్వరలో ఇట్టి విషయం పై తగు చర్యలు తీసుకోని, అందులో వైద్య సేవలు అందించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా తగు చర్యలు తీసుకోవాలని ఐజ లో జరుగుతున్నా ప్రజా వాణి కార్యక్రమం లో.గట్టు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తో భీమన్నతో కలిసి లిఖిత పూర్వకంగా కోరడమైనది,

శ్రీ అభయ ఆంజనేయ స్వామి 11వ వార్షికోత్సవలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం కురియా తండా గ్రామంలో నిర్వహించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 11వ వార్షికోత్సవ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజ కవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఏబి పాజిటివ్ రక్తం అందజేత

-రక్త దానంతో అదర్శంగా శ్రీకాంత్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లావణ్య (38) కి ఏబి పాజిటివ్ రక్తం అవసరం కావడ ంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి పట్టణానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం,ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ ప్రాణ దాతలుగా నిలుస్తున్న రక్తదాతలకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, రక్తదాతల సేవలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నిస్వార్థంగా తోటి వారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదా నానికి ముందుకు వచ్చిన శ్రీకాంత్ రెడ్డికి పేషంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.రక్త దానం పట్ల అపోహలను విడనాడి ప్రాణ దాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-సీఐ రవీందర్ నాయక్



ముధోల్:23నవంబర్(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ రవీందర్ నాయక్ చెప్పారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు గంజా గస్తీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే ప్రభావాలు, భవి ష్యత్తు లో ఎదురయ్యే సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచిం చారు.విద్యార్థులు చెడు వ్యసనాల కు దూరంగా ఉండాలన్నారు. చదు వుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాల ను చేరుకోవాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని పోలీసులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో ఎస్సై బిట్ల పెర్సిస్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు సూర్యాదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ముదిరాజ్ కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే



కామారెడ్డి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బిక్కనూరు మండలం భాగిర్తిపల్లి గ్రామంలో తన 20 లక్షల స్వంత నిధులతో నిర్మించబోతున్న ముదిరాజ్ కళ్యాణ మండప నిర్మాణానికి సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు స్థానిక ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

ముధోల్:23నవంబర్(తెలంగాణ పత్రిక)



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల పరిషత్ కార్యాల యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రజల నుంచి రాతపూర్వకంగా ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీఓ శివకుమార్, ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

రెండో రోజు నేతాజీ నగర్‌లో ప్రజా సమస్యల పై డోర్ టు డోర్

– కార్యక్రమం నిర్వహించిన రాగం హరి శంకర్ యాదవ్



తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 23.

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్‌లో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో రెండో రోజు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని, కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలపై వివరాలు సేకరించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారితో చర్చించి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని రాగం హరి శంకర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య యాదవ్, అన్నదొర, నర్సింహా, ఆశ, కిషోర్, రాణి, రాజేశ్వరి, గణేష్, పి. శ్రీను, పి. బుగ్గయ్య, పి. మహేష్, శ్రీకాంత్, సాయి,విలాస్,గంగారాం,పి. బాలు, పి. రాజు, కే. శంకర్, కే. లక్ష్మణ్, కే. వెంకటేష్, కే. పోచయ్య, కే. వెంకటేష్, కే. రాములు, పి. వరుశురాం, పి. రాజు, ఎం. నాని, కే. బుచ్చయ్య, కే. మహేష్, జంగిలి, పి. జంపన్న, కే. వెంకన్న, కే. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమర వీర జవాన్ తల్లి మృతి.. బోడబండ తండాలో విషాదం

–మాతృమూర్తి దేగావత్ నాగికి పలువురు నాయకులు, తండావాసుల నివాళులు



తెలంగాణ పత్రిక చారకొండ: నవంబర్ 23

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని బోడబండ తండాకు చెందిన అమర వీర జవాన్ దేగావత్ మహిపాల్ నాయక్ మాతృమూర్తి దేగావత్ నాగి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న తండావాసులు, పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగి భౌతికకాయాన్ని సందర్శించిన పలువురు నాయకులు, తండావాసులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఈ విషాద సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. దీంతో బోడబండ తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆపరేషన్ కవచ్ పాయింట్ ను ఆకస్మికతనికి చేసిన కామారెడ్డి జిల్లా ఎస్పీ

కామారెడ్డి ,నవంబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ఆపరేషన్ కవచ్ పనితీరుపై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర దృష్టి సారించారు. అందులో భాగంగా ఆదివారం అర్ధరాత్రి ఆపరేషన్ కవచ్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి వేళల్లో జిల్లాలో నేర నియంత్రణ, ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో సిబ్బంది ఎంతవరకు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారో ఎస్పీ స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తత, విధి నిర్వహణ తీరును గమనించారు. వాహనాల తనిఖీలు ఏ విధంగా చేస్తున్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను తెలుసుకున్నారు. చెక్ పోస్టు వద్ద ఉన్న సౌకర్యాలు, సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందుల గురించి కూడా ఆరా తీశారు. నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, వాహనాల తనిఖీల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎలాంటి సమాచారం అందినా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నిరంతర నిఘానే నేర నియంత్రణకు కీలకమని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఆపరేషన్ కవచ్ ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



నూతన గృహప్రవేశం అనంతరం అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మాడ్గులపల్లి/నల్గొండ//నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):–

మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌను నిరంజన్ నూతన గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి అభిషేకాలు, పడిపూజ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డితో కలిసి ఆయన



పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి అభిషేకాల అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నూతన గృహంలోకి అడుగుపెట్టిన నిరంజన్ కుటుంబానికి అయ్యప్పస్వామి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆ కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

మేజర్ గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించాలి

–ప్రజావాణిలో ఎంఈవో కి వినతి పత్రము అందజేసిన జి.ఎస్.పి నాయకులు...

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 23:: తెలంగాణ పత్రిక ::

మేజర్ గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియించాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు ప్రజావాణిలో ఇంచార్జీ వ్యవహరించిన ఎంఈవో జీవి సత్యనారాయణకి వినతి పత్రము అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ. వెంకటాపురం మేజర్ పంచాయతీకి కార్యదర్శి లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గ్రామపంచాయతీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడిలాగే ఉందని ఆయన అన్నారు.మేజర్ పంచాయతీకి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కార్యదర్శి 1/70 ఎల్.టి.ఆర్ చట్టానికి విరుద్ధంగా వలస గిరిజనేతరుల అక్రమ కట్టడాలకు ఇంటి పన్నులు ఇస్తూ ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.స్థానిక ఆదివాసులకు ఇంటి పన్నుల మంజూరు విషయంలో కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ,వలస గిరిజనేతరులకు కొమ్ముకాస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. .మేజర్ పంచాయతీకి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కార్యదర్శి వీధుల పై ఉన్నత అధికారులు పరిశీలన చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంగా వలస గిరిజనేతరుల అక్రమ నిర్మాణాల పై దృష్టి సాధించి, అలాగే వారి ఇంటి పన్నులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వెంకటాపురం ప్రజల సమస్యలు దృష్టిలో పెట్టుకొని ఉన్నత అధికారులు వెంటనే ఒక రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మండల విద్యార్థి విభాగం నాయకులు పూనెం నితిన్ ఉన్నారు.



అర్హత ఉన్న చర్చిలకు 30 వేల ఆర్థిక సహాయం

– జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా, కాంతివం తంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హత కలిగిన చర్చిలకు రంగు లు విద్యుత్ అలంకరణలతో ముస్తాబ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 30 వేల ఆర్థికసాయం అందించాలని నిర్ణయించినట్లు ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఖమ్మం జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి చర్చికి రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుందని ఆయన అన్నారు. సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం లేదా ట్రస్ట్ చట్టం కింద నమోదై ఉండి, చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, నిర్వహణ కమిటీ కలిగి ఉండి, క్రమం తప్పకుండా ప్రార్థనలు జరుగుతున్న చర్చిలు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఒక్కో చర్చి నుండి ఒక్క దరఖాస్తు మాత్రమే పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. అర్హత కలిగిన నమోదిత చర్చిలన్నీ ఈనెల 23 నుండి 30వ తేదీ లోపు ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్(www.tgobmms.cgg.gov.in) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న తర్వాత, ప్రింట్ కాపీకి చర్చి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నకలు, నిర్వహణ కమిటీ తీర్మానం నకలు, చర్చి బ్యాంక్ పాస్ బుక్, చర్చి పాస్టర్, అధ్యక్షులు, కార్యదర్శి ఆధార్ కార్డు నకలు, చర్చి యొక్క నూతన ఫోటోలు, ప్రభుత్వం అందించే ఆర్థిక సాయాన్ని చర్చి అలంకరణకి మాత్రమే ఉపయోగిస్తామని తెలిపే అండర్ టేకింగ్ పత్రాలను జతచేసి 30-11-2026 లోపు కలెక్టరేట్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. గడువు తర్వాత వచ్చిన, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబడవని స్పష్టం చేశారు. జిల్లాలోని పాస్టర్లు, చర్చి కమిటీ సభ్యులు, క్రైస్తవ సామాజిక నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు.

రాజేంద్రనగర్‌లో రక్తచరిత్ర.. మాజీ రౌడీషీటర్ మూర్తుజా అలీ హతం

–కత్తులు, తల్వార్లతో కిరాతక దాడి.. మెడ, ముఖంపై తీవ్ర గాయాలు..
ఆసుపత్రిలో మృతి చెందినట్లు సమాచారం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా,రాజేంద్రనగర్ ప్రాంతంలో దారుణ హత్య ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. మాజీ రౌడీషీటర్ మూర్తుజా అలీ అలియాస్ మూర్తుజా పైల్వాన్‌పై గుర్తుతెలియని వ్యక్తులు పదునైన కత్తులు, తల్వార్లతో దాడి చేశారు. ప్రత్యర్థులు ఒక్కసారిగా విరుచుకుపడి ఆయన మెడ, ముఖంపై తీవ్రంగా దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మూర్తుజా అలీని అత్తాపూర్‌లోని జర్మన్‌టెన్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలుస్తోంది.

పాత కక్షల నేపథ్యంలోనే హత్య జరిగిందా

ఈ ఘటన సమాచారం తెలియడంతో మూర్తుజా అలీ అనుచరులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు. దీంతో ఆసుపత్రి పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పరిస్థితిని పర్యవేక్షించినట్లు సమాచారం. మూర్తుజా అలీ గతంలో పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తెలుస్తోంది. 2015లో మీరాలం ట్యాంక్ వద్ద జరిగిన అసద్ హత్య కేసులో ఆయన పేరు ప్రముఖంగా వినిపించింది. 2021లోనూ ఆయనపై హత్యకు కుట్ర జరిగినట్లు పోలీసు రికార్డుల్లో ఉన్నట్లు సమాచారం. గతంలో కొనసాగిన కక్షలే తాజా హత్యకు కారణమా? ప్రత్యర్థుల మధ్య ఆధిపత్య పోరు ఈ ఘటనకు దారితీసిందా? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. మరోవైపు దాడికి పాల్పడిన వ్యక్తుల గుర్తింపు, హత్య వెనుక ఉన్న అసలు కారణాలను తెలుసుకునేందుకు పోలీసుల దర్యాప్తు కీలకంగా మారింది. అధికారిక దర్యాప్తులోనే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.



సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నాసిరకమైన సరుకులు అందించే నాకప్ కాంట్రాక్టు సంస్థ ను రద్దు చేయాలి





- ఇందిరమ్మ రాజ్యం లో వసతి గృహాల్లో పేద మధ్యతరగతి విద్యార్థుల బుక్కెడు బువ్వ కు ఎఫ్ఆర్ఎస్ నా

- ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ ముందు అన్నం ప్లేట్లతో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సి ,ఎస్టి ,బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు అందించే సరుకులు పంపిణీ కి సెంట్రలేజేషన్ పేరుతో నాకప్ కాంట్రాక్టు సంస్థ అపజేప్పి పేద మధ్యతరగతి విద్యార్థుల కడుపు కోడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారు. ఈ సంస్థ వాళ్ళు బహిరంగ మార్కెట్లో దొరికే నిత్యావసర వస్తువుల ధరల కు నాకప్ కాంట్రాక్టు సంస్థ రేటులకు చాలా వ్యత్యాసం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం పేద మధ్యతరగతి విద్యార్థుల కడుపులు నింపడానికా, కాంట్రాక్టు సంస్థ ల జేబులు నింపడానికా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ శాఖ మంత్రులు విద్యార్థుల కు అన్యాయం జరుగుతుంటే నిద్ర మత్తులో మునుగుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించలేని మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యార్థుల కు వారానికి 5గుడ్లు, 5అరటిపండ్లు సాయంత్రం బిస్కేట్స్ స్నాక్స్ ఇస్తారు. కాని ఈ నాకప్ కాంట్రాక్టు సంస్థ పంపే సర్కుల ధరలతో విద్యార్థులకు కనీసం వారానికి ఒక్క కోడి గుడ్డు, ఒక్కసారి చికెన్ రాదు, పాలు గుడ్లు కోత పేడితే విద్యార్థులు ఏవిధంగా ఆరోగ్యం గా వుంటారని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో పేద మధ్యతరగతి విద్యార్థుల కు బుక్కెడు బువ్వ పెట్టడానికి ఎఫ్ఆర్ఎస్ పెట్టడం ముఖ్యమంత్రి పిచ్చుకల పై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లేనని అన్నారు. నాకప్ సంస్థ ద్వారా పంపిణీ చేసే సరుకులు నాసిరకం గా పంపిణి చేస్తే వసతి గృహ అధికారి వార్డెన్ లు చేతి నుంచి డబ్బులు పెట్టి కోనలేక విద్యార్థుల ను అర్ధాకలితో వుంచలేక వార్డెన్ లు నానా అవస్థలు పడుతున్నారు . గ్రామీణ ప్రాంతాల నుండి తండాల నుంచి గూడాలనుంచి ఉన్నత విద్య కోసం వచ్చిన వసతి గృహ విద్యార్థుల పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సెంట్రలేజేషన్ ను ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను కూడా గట్టి బలమైన సమరశీల పోరాటాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షా, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్, వీరన్న, సూర్య, పుట్ట సంపత్, సమీర్, పవన్, కళ్యాణ్, గంగోత్రి, గీత సుహాసిని, రాధిక, స్పందన,లోహి, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి ఆర్ అండ్ బీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎన్. అంజయ్య



కామారెడ్డి ,నవంబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారోడ్లు భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) కామారెడ్డి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా ఎన్. అంజయ్య ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు కామారెడ్డి డివిజన్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్)గా విధులు నిర్వహించిన అంజయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పశుగ్రాసం సాగుతో పశువులకు పోషకాహారం

-రైతులకు అవగాహన

-మర్రిపల్లి గ్రామంలో పశుగ్రాసం పెంపకంపై అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక చారకొండ: నవంబర్ 23

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో రైతులకు పశుగ్రాసం పెంపకంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు అవసరమైన పోషకాహారం అందించడంతో పాటు పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు రైతులు తమ పొలాల్లో గడ్డి సాగు చేపట్టాలని వివరించారు.వి బి జి ,రామ్ జి పథకం కింద పశుగ్రాసం పెంపకానికి ఉన్న అవకాశాలను రైతులకు వివరించి, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పశువులకు అవసరమైన పచ్చిమేతను సొంతంగా సాగు చేసుకోవాలని సూచించారు. పశుగ్రాసం సాగు వల్ల పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చారకొండ ప్రాథమిక పశువైద్య కేంద్రం వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ షేక్ మదర్ పాల్గొని రైతులకు పశుగ్రాసం సాగుపై పలు సూచనలు చేశారు.

పాత కక్షలే హత్యకు ఉసిగొల్పాయి



-12 గంటల్లోనే గోదావరిఖని హత్య కేసు ఛేదింపు.. నలుగురు నిందితులు అరెస్ట్!

-పాత కక్షలతో పక్కా ప్లాన్.. కత్తులతో మూకుమ్మడి దాడి.

ఆటోలో వచ్చి మాటువేసి మరీ హత్య.. రక్తపు మరకల దుస్తులు కాల్చివేత.

నేరానికి ఉపయోగించిన ఆటో, రెండు కత్తులు స్వాధీనం.

రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం : డీసీపీ బి. రామ్ రెడ్డి.

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

పాత కక్షలు.వ్యక్తిగత విభేదాలు.ఫోన్‌లో మొదలైన వాగ్వాదాలు చివరకు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. స్నేహితులుగా ఉన్నవారే శత్రువులుగా మారి, పక్కా పథకం ప్రకారం కత్తులతో విరుచుకుపడి ఓ వ్యక్తిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన గోదావరిఖనిలో కలకలం రేపింది. పవర్‌హౌస్ కాలనీలోని శివాలయం సమీపంలో జరిగిన ఈ దారుణ హత్య కేసును గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు కేవలం 12 గంటల్లోనే ఛేదించారు. నేరానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కటకటాల్లోకి పంపించారు. నేరానికి ఉపయోగించిన ఆటో, రెండు కత్తులు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు.

స్నేహం నుంచి శత్రుత్వం.ఆరు నెలలుగా రగులుతున్న కక్ష!

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గోదావరిఖనికి చెందిన అట్ల రాజశేఖర్‌కు ప్రధాన నిందితుడు ఎన్నం ప్రసాద్‌తో గతంలో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అయితే గత ఆరు నెలలుగా ఇద్దరి మధ్య వ్యక్తిగత విభేదాలు తలెత్తాయి. ఫోన్‌లో వాగ్వాదాలు, పరస్పర దూషణలు, కుటుంబ సభ్యులను దూషించుకోవడం వంటి పరిణామాలతో ప్రసాద్ రాజశేఖర్‌పై తీవ్ర కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా అతడిని అంతమొందించాలని నిర్ణయించుకున్న ప్రసాద్ తన స్నేహితులైన ఎడ్లపల్లి శ్రవణ్ కుమార్, అయిలీ దేవేందర్, బోరె మల్లేష్‌లతో కలిసి హత్యకు పథకం రచించాడు.

ముందుగానే కత్తుల కొనుగోలు ఆటోలో వచ్చి మాటు!

పథకం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రసాద్ ముందుగానే పెద్ద కత్తిని కొనుగోలు చేసి తన ఆటోలో దాచిపెట్టాడు. మరో నిందితుడు దేవేందర్ చిన్న కత్తిని వెంట తెచ్చుకున్నాడు. నవంబర్ 22వ తేదీ సాయంత్రం రాజశేఖర్‌తో మరోసారి ఫోన్‌లో వాగ్వాదం జరిగిన అనంతరం నలుగురు నిందితులు ప్రసాద్‌కు చెందిన ఆటోలో బృందావన్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమానికి వెళ్లారు. అక్కడి నుంచి పవర్‌హౌస్ కాలనీలోని బాలయ్య కిరాణం ఎదురుగా ఉన్న రోడ్డుకు చేరుకుని రాజశేఖర్ కోసం మాటువేశారు.

అర్ధరాత్రి దాటాక కత్తులతో విరుచుకుపడి హత్య!

నవంబర్ 23వ తేదీ తెల్లవారుజామున సుమారు 1.10 గంటల సమయంలో రాజశేఖర్ తన ద్విచక్ర వాహనంపై మరో వ్యక్తితో కలిసి ఇంటికి వెళ్తుండగా నిందితులు అడ్డగించారు. అప్పటికే హత్యకు సిద్ధంగా ఉన్న నలుగురు ఒక్కసారిగా కత్తులతో మూకుమ్మడిగా దాడికి దిగారు. ఊహించని ఈ దాడిలో రాజశేఖర్ తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయాడు. దీంతో పవర్‌హౌస్ కాలనీలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి.

సాక్ష్యాలు చెరిపే ప్రయత్నం.

అయినా పోలీసులకు చిక్కిన నిందితులు!

హత్య అనంతరం నిందితులు రక్తపు మరకలు అంటిన దుస్తులను తొలగించి కాల్చివేశారు. వాటి బూడిదను గోదావరి నదిలో పడవేసి సాక్ష్యాలను మాయం చేయాలని ప్రయత్నించారు. అనంతరం పోలీసులకు చిక్కకుండా అక్కడి నుంచి పరారయ్యేందుకు ఆటోలో బయలుదేరారు. అయితే కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా 5 ఇంక్లైన్ చౌరస్తా వద్ద నేరానికి ఉపయోగించిన ఆటోలో వెళ్తున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

నిందితులపై కేసు.. కీలక ఆధారాల స్వాధీనం!

మృతుడు అట్ల రాజశేఖర్ తండ్రి అట్ల మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన పసుపు రంగు ఆటో (టీజీ 22 టీ 2866), పెద్ద కత్తి, చిన్న కత్తి, మూడు సెల్‌ఫోన్లు, రక్తపు మరకలున్న టీషర్టును స్వాధీనం చేసుకున్నారు.

రౌడీషీటర్లపై ఉక్కుపాదం.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు!

ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ.. రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని స్పష్టం చేశారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హత్యలు, దాడులు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడేవారు ఎంత పక్కాగా ప్రణాళికలు రచించినా చట్టం నుంచి తప్పించుకోలేరని పేర్కొన్నారు. వ్యక్తిగత కక్షలు, వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించుకోకుండా చట్టపరమైన మార్గాలను అనుసరించాలని ప్రజలకు సూచించారు.

పోలీసు బృందానికి డీసీపీ, ఏసీపీ అభినందనలు

హత్య జరిగిన కొద్ది గంటల్లోనే కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వన్‌టౌన్ ఇన్‌చార్జి సీఐ లింగమూర్తి, ఎస్సైలు మనోహర్, రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుళ్లు బి. ప్రకాష్, ఐ. రమేష్, మధుకర్, మధుసూదన్‌లను డీసీపీ, ఏసీపీ అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వులతో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో ఈ దర్యాప్తు సాగింది.

లింగాపూర్ విద్యార్థినికి సాహిత్యం లో జాతీయ స్థాయి గుర్తింపు



కామారెడ్డి, నవంబర్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ సారస్వత పరిషత్ వారు శాంత వసంతా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీమతికోడూ రు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలకు చెందిన బాలలకు నిర్వహిం చిన సాహిత్య పోటీలలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లింగాపూర్ కు చెందిన విద్యా ర్థిని సౌమ్య వచనకవితల పో టీలో ప్రోత్సాహక బహుమతి పొందటమేకాకుండా ,ఏకపాత్రాభినయ పోటీలో ప్రథమ స్థానం పొందటం ద్వారా 2500/- నగదు ,ప్రశంసా పత్రాలు మరియు మెమెంటో లు పొందటం జరిగింది. కామా రెడ్డి జిల్లాకు గర్వకారణంగా సాధించిన విజయం పట్ల పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యా ర్థులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ భీమా పథకం నమోదు కేంద్రాన్ని సందర్శించిన మాజీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 23 (జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక):

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ భీమా పథకం నమోదు కేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి సందర్శించి, నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, కుటుంబంలో సంపాదించే వ్యక్తిగా ఉన్న కుటుంబ పెద్దలు పథకానికి సంబంధించిన అర్హతలను పరిశీలించుకొని నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమమే మా లక్ష్యం -- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే మా సంకల్పం అని సి.ఎన్. రెడ్డి పేర్కొన్నారు. సి.ఎన్. రెడ్డి మాజీ కార్పొరేటర్ రహ్మత్ నగర్ డివిజన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం

లింగన్నపాలెం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఖమ్మం జిల్లా ప్రతినిధి: నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)

వైరా మండలం లింగన్నపాలెం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామ రైతులు ఉమ్మడిగా సోమవారం అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. వానాకాలంలో రైతులు వరి పంట సాగు చేశారు. ప్రతికూల పరిస్థితుల కారణంగా సుమారు 200 ఎకరాల్లో సాగు చేసిన వరి పంట పూర్తిగా దెబ్బతిని, కనీసం పశువులకు మేతగా ఉపయోగపడే పరిస్థితి కూడా లేకుండా పోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయి ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రీవెన్స్ డే సందర్భంగా వైరా ఎండీఓ కార్యాలయం వద్ద తహసీల్దార్ సురేష్ బాబుకు తమ సమస్యను వివరించారు. ప్రభుత్వ అధికారులు వెంటనే పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



సంగుసూరు, నవంబరు 23(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని దర్గపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వెంకన్న తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అంక్షాపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త పిల్లి యాదయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. వెంకటాపూర్ గ్రామంలో పార్టీ కార్యకర్త సిద్దయ్య తల్లి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..

ముగిసిన అఖండ హరినామ సప్తహ వేడుకలు

-జ్ఞానేశ్వరి పల్లకి ఊరేగింపు



తానూర్:23నవంబర్(తెలంగాణ పత్రిక)

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పూజారి నాగనాథ్ అపా సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎల్వి గ్రామంలో శివాలయ ఆలయ ప్రాంగణంలో వారం రోజులుగా కొనసాగుతున్నఅఖండ హరినామ సప్తహం, జ్ఞానేశ్వరి పారాయణం ముగింపు పల్లకి ఊరేగింపు శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు మహిళలు మంగళహారతులతో పాల్గొన్నారు. చిన్నారులు విఠల, రుక్మిణి వేశధారణలో ఆకట్టుకున్నారు. వార్కరి భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

దీక్షా దివస్ సభను చారిత్రాత్మకంగా నిర్వహించాలి

- మాజీ మంత్రి గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.

తెలంగాణ పత్రిక నవంబర్ 23 కరీంనగర్ ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమ చరిత్ర లోనే చారిత్రాత్మక ఘట్టమని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. నవంబర్ 29న నిర్వహించనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన సోమవారం కరీంనగర్ జిల్లా గాంధీనగర్ చింతకుంటలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దీక్ష దివస్ సభ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దీక్షా దివస్ సభ ఏర్పాట్లు, కరీంనగర్ నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై నాయకులకు ఇరువురు నేతలు దిశానిర్దేశం చేశారు.

- ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం.

ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ పార్టీలో చిన్నా పెద్దా అనే తేడా లేదని, ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. శరీరంలో ప్రతి అవయవం ఎంత ముఖ్యమో పార్టీలో ప్రతి నాయకుడు, కార్యకర్త కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ఏ ఒక్క చిన్న అవయవం పనిచేయకపోయినా శరీర వ్యవస్థ మొత్తం దెబ్బతింటుందని, అదే విధంగా పార్టీలో ఏ ఒక్క కార్యకర్తను నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తన కుటుంబ సభ్యులేనని, పార్టీ బాధ్యతలను కుటుంబ బాధ్యతగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని, భవిష్యత్తులోనూ ఇదే ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు.

- కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ఉద్యమానికి మలుపు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని గంగుల కమలాకర్ గుర్తుచేశారు. దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసినప్పటికీ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యమైందన్నారు. 2009 నవంబర్ 29న కరీంనగర్ గడ్డపై కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు. ఆ దీక్షతో తెలంగాణవ్యాప్తంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాము లయ్యారని తెలిపారు. కేసీఆర్ దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు.

- కరీంనగర్ అభివృద్ధికి కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని గంగుల కమలాకర్ అన్నారు. గతంలో నిధుల కొరతతో అభివృద్ధికి నోచుకోని నగరానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. నగర రూపురేఖలు మారేలా పలు పనులు చేపట్టి కరీంనగర్‌ను అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.

- తెలంగాణ అభివృద్ధిలో దేశానికే ఆదర్శం.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, తలసరి ఆదాయంలో దేశంలోనే అగ్రస్థానానికి చేరుకుందన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం సుమారు రూ. 4. 20 లక్షలకు చేరుకోవడం రాష్ట్ర ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు బీజేపీ పాలిత రాష్ట్రాల పరిస్థితిని పరిశీలించాలని సూచించారు. తెలంగాణ ఎన్నికల సమయంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి రాష్ట్రానికి వచ్చి అభివృద్ధి నేర్చుకోవాలంటే ఉత్తరప్రదేశ్‌ను చూడాలని చెప్పారని గుర్తుచేశారు. అయితే ఉత్తరప్రదేశ్ తలసరి ఆదాయం తెలంగాణతో పోలిస్తే చాలా తక్కువగా ఉందన్నారు. మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లోనూ తలసరి ఆదాయం ఆశించిన స్థాయిలో లేదని, గుజరాత్‌లో సైతం తెలంగాణ కంటే తక్కువగా ఉందని విమర్శించారు. దీర్ఘకాలంగా అధికారంలో ఉన్నప్పటికీ ఆయా రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు.

- ప్రజా సమస్యలపై బీజేపీ నేతలు స్పందించాలి.

కరీంనగర్ అభివృద్ధి గురించి మాట్లాడే బీజేపీ నాయకులు ముందుగా ప్రజలకు సంబంధించిన సమస్యలపై దృష్టి సారించాలని సంజయ్ సూచించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వంటి పనులను సైతం సకాలంలో పూర్తి చేయలేని పరిస్థితిపై ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలు, పాదయాత్రలతో కాలం గడపడం సరికాదన్నారు. రైతులకు సాగునీరు, విద్యుత్ సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, విద్యార్థుల భవిష్యత్తు వంటి అంశాలపై బీజేపీ నాయకులు పోరాటం చేయాలని సూచించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులు, ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు.



- సోషల్ మీడియాలో యువత చురుగ్గా ఉండాలి.

పార్టీ శ్రేణులు, యువత సోషల్ మీడియాలో మరింత చురుగ్గా వ్యవహరించాలని డాక్టర్ సంజయ్ పిలుపునిచ్చారు. ప్రత్యర్థి పార్టీలు సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. యువతను పార్టీకి మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని అండగా నిలవాలన్నారు.నవంబర్ 29న నిర్వహించనున్న దీక్షా దివస్ సభకు కరీంనగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి డివిజన్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా సమన్వయంతో పనిచేయాలని గంగుల కమలాకర్, డాక్టర్ సంజయ్ పిలుపునిచ్చారు. కేసీఆర్ చేసిన పోరాటాన్ని, తెలంగాణ సాధన కోసం చేసిన త్యాగాలను భావితరాలకు తెలియజేసేలా దీక్షా దివస్ సభను ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల బాధ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణలో కామారెడ్డికి సురక్షిత్ గుర్తింపు

-95-95-95 లక్ష్యాల సాధనలో జిల్లా విశేష పురోగతి

(తెలంగాణ పత్రిక నవంబర్ 23 కామారెడ్డి ప్రతినిధి):

హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణ కార్యక్రమాల అమలులో కామారెడ్డి జిల్లా విశేష పురోగతి సాధించి సురక్షిత్ కేటగిరీలో గుర్తింపు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధన దిశగా జిల్లా గణనీయమైన ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, సీఎస్‌టీ అదనపు డైరెక్టర్ ఫణిరేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తదితర అధికారులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై.వి. గిరిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కామారెడ్డి జిల్లాకు సురక్షిత్ కేటగిరీలో గుర్తింపు రావడం గర్వకారణమన్నారు. జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, ఐసీటీసీ, ఏఆర్టీ, సీఎస్‌సీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థల సమష్టి కృషి, సమన్వయంతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. ఈ విజయంతో సంతృప్తి చెందకుండా హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలను మరింత విస్తృతం చేయాలని, నివారణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సకాలంలో చికిత్స, నిరంతర వైద్య సేవలు, అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రజల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, అదనపు డైరెక్టర్ ఫణిరేఖ, డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకటి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, ఏఆర్టీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డీపీఎం సుధాకర్, సీఎస్‌టీ నోడల్ అధికారి డాక్టర్ శరత్, సీపీఓ మోహిజ్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావాణికి రాని ఫిర్యాదులు

కామారెడ్డి, నవంబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పెద్ద కొడంగల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నోడల్ అధికారి (ఎంపీడీవో) అభినవ్ చందర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఒక్క అర్జీ కూడా రాకపోవడం గమనార్హం. ఉదయం నుండే అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజల కోసం ఎదురుచూసినప్పటికీ, ఫిర్యాదుదారులు ఎవరూ ముందుకు రాలేదు. ప్రజావాణికి సంబంధించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్లే అర్జీలు రాలేదా లేక మండలంలో సమస్యలు లేవా అనే చర్చ స్థానికంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ షరీఫ్, హౌసింగ్ ఏఈ జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ పటేల్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.